# పల్లె వెలుగు

తెలుగు
జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 12 | సంచిక : 209 | శుక్రవారం 20-12-2024 | పేజీలు : 8 | వెల-6


## అమిత్ షా వ్యాఖ్యలపై తమిళ నటుడు విజయ్ విమర్శ..



### కొంతమందికి అంబేద్కర్ పేరు అంటే గిట్టదంటూ ట్వీట్!



ఇటీవల అంబేద్కర్ పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై దుమారం
అంబేద్కర్ పేరును పదే పదే చెప్పుకునే ఫ్యాషన్ ఇప్పుడు ఉందన్న అమిత్ షా
ఆయన వ్యాఖ్యలను తప్పుబడుతూ టీవీకే అధ్యక్షుడు విజయ్ ట్వీట్

ఇటీవల పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై తమిళ సూపర్ స్టార్, తమిళగ వెత్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్ విమర్శలు గుప్పించారు. కొంతమందికి అంబేద్కర్ పేరు అంటే అలెర్జీ అని విమర్శించారు. ఇంకా చెప్పాలంటే గిట్టదు అని అన్నారు. ఈ మేరకు ఎక్స్ (ట్విట్టర్)లో విజయ్ తన ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ ఓ పోస్టు చేశారు.

-మిగతా2లో

## ఇక తగ్గాల్సిందే! పుష్పా

### శేషాచలమే మా అడ్డా అంటే కుదరదు







జగన్ జమానాలో శేషాచలం అడవులను కొల్లగొట్టిన ఎర్ర దొంగల పనిపట్టేందుకు కూటమి ప్రభుత్వం కఠిన చర్యలకు పూనుకుంది. ఎర్రచందనం దుంగల విచ్చలవిడి దోపిడీకి చెక్ పెట్టాలని నిర?యించుకుంది. ఏకంగా గుజరాత్ గోడౌన్లపైనే మన టాస్క్‌ఫోర్స్ మెరుపుదాడి చేసింది. రూ3.5కోట్ల విలువచేసే ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ముగ్గురు స్మగ్లర్లను అరెస్టు చేశారు.

**తిరుపతి–**
జగన్ జమానాలో శేషాచలం అడవులను కొల్లగొట్టిన ఎర్ర దొంగల పనిపట్టేందుకు కూటమి ప్రభుత్వం కఠిన చర్యలకు పూనుకుంది. ఎర్రచందనం దుంగల విచ్చలవిడి దోపిడీకి చెక్ పెట్టాలని నిర?యించుకుంది. ఏకంగా గుజరాత్ గోడౌన్లపైనే మన టాస్క్‌ఫోర్స్ మెరుపుదాడి చేసింది. రూ3.5కోట్ల విలువచేసే ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ముగ్గురు స్మగ్లర్లను అరెస్టు చేశారు.

-మిగతా2లో

### పార్లమెంట్ ఆవరణలో
## కాంగ్రెస్ వ్యవహారశైలి బాగలేదు

కేవలం షో రాజకీయం కోసం కాంగ్రెస్ ఆరాటం
తోటి ఎంపీ లకు పార్లమెంట్ ఆవరణలో ప్రధమ చికిత్స అందించిన నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి
ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి స్పందనకు పలువురు ఎంపీల అభినందనలు



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 19 . పల్లె వెలుగు ఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో గురువారం కాంగ్రెస్, బిజెపి ఎంపీలు పోటా పోటీగా నిరసనలు చేపట్టారు. ఈ పోటా పోటీ

2లో

## బీసీ హాస్టళ్ల పనితీరు మెరుగుకు త్వరలో ఇన్ స్పెక్షన్ యాప్

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి
హాస్టళ్ల నిర్వహణ-విద్యార్థుల భద్రతపై మంత్రి వీడియో కానారేన్స్
హాస్టళ్లలో ఖాళీగా ఉన్నపోస్టుల భర్తీకి చర్యలు
వసతి గృహాలను తరుచూ తనిఖీ చేయండి
డీబీసీడబ్ల్యూవోలకు మంత్రి ఆదేశం
టెన్త్ పరీక్షల్లో వందశాతం ఫలితాలు రావాల్సిందే
రాత్రిళ్లు హాస్టళ్ల చుట్టు పక్కల పోలీసు పెట్రోలింగ్
స్వచ్ఛాంద్ర కార్పొరేషన్ సాయంతో హాస్టళ్లలో మరుగుదొడ్ల నిర్మాణం : మంత్రి సవిత



**అమరావతి చీఫ్ బ్యూరో డిసెంబర్ 19 పల్లె వెలుగు**


రాష్ట్రంలో బీసీ హాస్టళ్ల పనితీరు మెరుగుపర్చడానికి ఇన్ స్పెక్షన్ యాప్ రూపొందిస్తున్నట్లు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. హాస్టళ్ల ఖాళీగా ఉన్నపోస్టులను త్వరలో భర్తీ చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులపై హెల్త్ డైరీ నిర్వహించాలని ఆదేశించారు. వెలగపూడిలో రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో హాస్టళ్ల నిర్వహణ–విద్యార్థుల భద్రతపై అనే అంశంపై డీబీసీడబ్ల్యూవోలు, హెచ్ డబ్ల్యూవోలతో మంత్రి గురువారం వీడియో కానారేన్స్ నిర్వహించారు. ముందుగా బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ మల్లికార్జున మాట్లాడుతూ, వెనుకబడిన తరగతుల హాస్టళ్ల నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలన్నారు. అనంతరం మంత్రి సవిత మాట్లాడుతూ, డీబీసీడబ్ల్యూవోలు తరుచూ హాస్టళ్లను తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు హాస్టళ్ల పరిశీలనతో హెచ్ డబ్ల్యూవోలు, ఇతర సిబ్బంది అప్రమత్తంగా ఉంటారన్నారు. దీనివల్ల అటు హాస్టళ్ల నిర్వహణ మెరుగుపడుతుందన్నారు. డీబీసీడబ్ల్యూవోల తనిఖీలపై రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఇన్ స్పెక్షన్ యాప్ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ యాప్ లో డీబీసీడబ్ల్యూవోలు చేసిన తనిఖీల వివరాలను అప్ లోడ్ చేయాలన్నారు. తాను కూడా గడిచిన 6 నెలల కాలంలో 70 హాస్టళ్ల వరకు ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. హాస్టళ్ల తరుచూ ఉన్నతాధికారులు సందర్శించడం వల్ల సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేస్తుంటారని వెల్లడించారు

-మిగతా2లో

## ఇతర కీలక నిర్ణయాలు

- ఇంజనీరింగ్ పనులు: 33,137 కోట్ల రూపాయలతో 45 ఇంజనీరింగ్ పనులను చేపట్టేందుకు క్యాబినెట్ ఆమోదం ఇచ్చింది.
- గ్రామకంఠం భూములు: భూములు సర్వే రికార్డింగ్, సబ్ డివిజినింగ్‌కు ఫీజులు చెల్లించకుండా చర్యలు తీసుకోవాలని నిర్ణయం
- చిత్తూరు జిల్లా: నూతన కృషి విజ్ఞాన కేంద్రం నిర్మాణానికి అవసరమైన భూమిని ఆచార్య ఎన్జీ రంగా వర్సిటీకి బదిలీ చేయడం.
- రుణాలు రీ షెడ్యూల్: వరద ముంపునకు గురైన రైతులకు రుణాలు రీ షెడ్యూల్ చేయడం, స్టాంప్ డ్యూటీ లేకుండా అవకాశం ఇవ్వడం.
- పోలవరం ప్రాజెక్టు: ప్యాకేజీ నెంబర్ 3, 5 కింద పోలవరం లెఫ్ట్ మెయిన్ కెనాల్ పనులకు జుడీషియల్ రివ్యూ లేకుండా అనుమతులు
- విద్యా పథకాలు: ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు మధ్యాహ్నం భోజనం పథకాన్ని పునరుద్దరించడం, 475 కాలేజీలకు బడ్జెట్ కేటాయింపు.
- పాఠ్య పుస్తకాలు: రూ. 32.45 కోట్లు ఖర్చు చేస్తూ పాఠ్య పుస్తకాలు కొనుగోలు చేసి పంపిణీ చేయడం.

ఈ నిర?యాలు 2025 మార్చి 31వరకు అమల్లో ఉంటాయని, ఇందుకు కావలసిన చర్యలు తీసుకుంటామని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.



## సీఎం క్యాబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు

అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేత ృత్వంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో కీలక నిర?యాలు తీసుకున్నారు. ఇందులో 2024–25 సంవత్సరానికి సంబంధించిన నిధులు, ప్రాజెక్టులు, విద్యా, వ్యవసాయ సంబంధిత పథకాలు సహా పలు అంశాల గురించి చర్చించారు.

ఏపీలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేత ృత్వంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో మొత్తం 21 అంశాలు పరిశీలనలోకి వచ్చాయి. ఈ సమావేశం వివరాలను మంత్రి కొలుసు పార్థసారధి వెల్లడించారు.

**జల్ జీవన్ మిషన్:**

కేంద్ర ప్రభుత్వం 26,800 కోట్ల రూపాయలతో 77,917 పనులను ఆమోదించింది. వీటి ద్వారా ప్రజలకు త్రాగునీరు అందించబడుతోంది. గత ప్రభుత్వ దుష్ట

2లో

## కేటీఆర్ పై అన్యాయంగా కేసు నమోదు చేశారు: హరీశ్

గత ప్రభుత్వ హయాంలో ఫార్ములా ఈ-కార్ రేసింగ్ నిధుల దుర్వినియోగం జరిగిందంటున్న రేవంత్ సర్కారు
కేసు నమోదు చేసిన ఏసీబీ...
ఏ1గా కేటీఆర్
దమ్ముంటే అసెంబ్లీలో చర్చించాలన్న హరీశ్ రావు

2లో




## అల్కాపురిలో అక్రమ షట్టర్లపై పంజా విసిరిన హైడ్రా

మార్నింగ్ రాగా అపార్ట్ మెంట్ లో అక్రమ షట్టర్ల నిర్మాణం
గత నెలలోనే నోటీసులు ఇచ్చిన మణికొండ మున్సిపాలిటీ
స్పందించిన షట్టర్ల సొంతదారులు
హైడ్రాకు నివేదించిన మున్సిపల్ అధికారులు

2లో



# సబ్ రిజిస్టర్ కార్యాలయ పరిధిలో హేతుబద్ధంగా మార్కెట్ విలువ పెంపు చేయాలి





## జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

**భీమవరం చీఫ్ బ్యూరో డిసెంబరు19. పల్లె వెలుగు** జిల్లాలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలోని సర్వే నెంబర్లు వారీగా పరిశీలన చేసి హేతుబద్ధంగా మార్కెట్ విలువ పెంపుదలకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖ అధికారులు ఆదేశించారు

గురువారం స్థానిక కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు టి.రాహుల్ కుమార్ రెడ్డి జిల్లా రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని అన్ని వార్డులు, బ్లాకులు సర్వే నెంబర్లు వారీగా పరిశీలన చేసి హేతుబద్ధంగా మార్కెట్ విలువ పెంపుదలకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. సర్వే నెంబర్లు వారీగా ఈసీ డేటా తీసుకొని నిర్ధారించాలన్నారు. కొత్తగా వచ్చిన డోర్ నెంబర్లు సేకరించాలని తెలిపారు. సరిహద్దు గ్రామాల మధ్య సర్వే నెంబర్లు వేరువేరుగా ఉన్నప్పుడు పరిశీలన చేసి ఒకే విధముగా విలువకు తీసుకురావాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే అభ్యంతరాలు పరిగణలోకి తీసుకోవాలని చెప్పారు. వ్యవసాయ, ఇతర నివాస స్థలాలకు వేరువేరు ప్రత్యేకంగా గుర్తించాలని అన్నారు. ఫీల్డ్ మ్యాపులను సేకరించి పరిశీలన చేయాలని



అన్నారు.

రెండు మూడు రోజుల్లో ప్రతిపాదనలు తయారుచేసి అందజేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులు ఆదేశించారు.

ఈ సమీక్ష సమావేశంలో రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డీఐజీ ఎన్.మాధవి, జిల్లా రిజిస్ట్రార్ ఎల్.వెంకటేశ్వర్లు, జిల్లా ఆడిట్ రిజిస్ట్రార్ ఎం.పార్వతి, జిల్లాలోని అందరూ సబ్ రిజిస్ట్రార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో అంగన్వాడీలకి రూ.52.68 కోట్లు

## స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సంధ్యారాణి



**అమరావతి చీఫ్ బ్యూరో డిసెంబర్ 19 పల్లె వెలుగు** ఏపీ రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణం, తాగునీటి సదుపాయాలకు రూ.52.68 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు. స్త్రీ, శిశు సంక్షేమశాఖపై బుధవారం ఆమె సమీక్షించారు. "అంగన్వాడీ పిల్లలు సాధించిన పురోగతిపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించడానికి ప్రతినెల 5వ తేదీన ఈసీసీఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నాం ప్రత్యేక డ్రైవ్ల ద్వారా 371మంది పిల్లల్ని కార్మికవ ృత్తి నుంచి విముక్తి కల్పించాం"అని తెలిపారు.

# గోదావరి వెస్టన్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎంపికకు నోటిఫికేషన్ విడుదల

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

**భీమవరం చీఫ్ బ్యూరో డిసెంబర్ 19 పల్లె వెలుగు** భారీ నీటిపారుదల వ్యవస్థ కింద గోదావరి వెస్ట్రన్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ అధ్యక్ష, ఉపాధ్యక్షుల ఎంపికకు డిసెంబర్ 21న ఎన్నికలను నిర్వహించేందుకు గెజిట్ నోటిఫికేషన్ ను విడుదల చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఇప్పటికే సాగు నీటి సంఘాలకు, నీటి పంపిణీ సంఘాలకు ఎన్నికలను నిర్వహించి పూర్తి చేయడం జరిగిందన్నారు. గోదావరి వెస్ట్రన్ డెల్టా ప్రాజెక్ట్ కమిటీకి సంబంధించి ఒక అధ్యక్ష, ఒక ఉపాధ్యక్ష పదవుల ఎంపికకు డిసెంబర్ 21న భీమవరం జిల్లా కలెక్టరేట్ లో ఎక్స్ట్రార్డినరీ జనరల్ బాడీ మీటింగ్ ఏర్పాటు చేసి ఎంపిక ప్రక్రియను పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలలో పశ్చిమగోదావరి జిల్లా నుండి - 14 డిసిలు, తూర్పుగోదావరి జిల్లా నుండి - 2 డిసిలు, ఏలూరు జిల్లా నుండి - 4 డిసిలు మొత్తం 20 నీటి పంపిణీ సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షులతో డెల్టా ప్రాజెక్ట్ కమిటీకి ఒక అధ్యక్ష, ఒక ఉపాధ్యక్ష పదవులను ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు ఎన్నికల అధికారిగా పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ని నియమించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు

# రైతు బజారులో కూరగాయలు అధిక ధరలకు విక్రయిస్తే ఉపేక్షించబోం..

**అధిక ధరలు వసూళ్లు చేస్తే సంబంధిత విక్రయదారుల లైసెన్సును రద్దు చేస్తాం..**

**ప్రతిరోజు ధరల పట్టికను ఖచ్చితంగా ప్రదర్శించాలి..**

**రాష్ట్ర గృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి.**

**నూజివీడు, చీఫ్ బ్యూరో డిశంబరు,19 పల్లె వెలుగు** నూజివీడు పట్టణములో గల రైతు బజారులో అమ్మే కూరగాయలను అధిక ధరలకు విక్రయిస్తే ఉపేక్షించబోమని రాష్ట్ర గ ృహనిర్మాణ మరియు సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి హెచ్చరించారు. రైతు బజారులో ప్రభుత్వం నిర?యించిన ధరకన్నా అధిక ధరలకు కూరగాయలు విక్రయిస్తున్నట్లు రాష్ట్రమంత్రి కె. పార్థసారధి ద ృష్టికి కొంతమంది వినియోగదారులు తీసుకురాగా దానిపై మంత్రి స్పందిస్తూ వెంటనే రైతు బజారు అధికారులను ఈవిషయంపై హెచ్చరిస్తూ రైతుబజారులో పేద, సామాన్య ప్రజలకు కూరగాయల ధరలు అందుబాటులో ఉండాలని, ధరలు భారం కాకూడదని ఉద్దేశంతో ప్రభుత్వం రైతు బజారులు ఏర్పాటు చేసిందన్నారు. అటువంటి రైతు బజారులో తమకు నచ్చినట్లు అధిక ధరలు వసూలు చేస్తే ఇటు అధికారులకు, కూరగాయల విక్రయదారులపై కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. రైతు బజారులో అధిక ధరలు వసూళ్లు చేస్తే సంబంధిత విక్రయదారుల లైసెన్సును రద్దు చేస్తామని మంత్రి హెచ్చరించారు. ప్రతీ రోజు నిర?యించిన ధరలకు విక్రయదారులు అమ్ముతున్నదీ లేనిదీ సంబంధిత రైతు బజారు ఎస్టేట్ అధికారులు నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. రైతు బజారులో ప్రతిరోజు ధరల పట్టిక తప్పని సరిగా ప్రదర్శించాలని లేని పక్షంలో చర్యలు తప్పవని



హెచ్చరించారు. రైతు బజారులో మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టాలన్నారు. మంత్రి వర్యుల ఆదేశాలతో వెంటనే రైతు బజారు అధికారులు విక్రయదారులందరికి సంబంధిత ఆదేశాలు జారీ చేశారు.

# బీజేపీ ఎంపీలు నన్ను నెట్టేశారు... నాకు గాయమైంది: లోక్ సభ స్పీకర్ కు ఖర్గే లేఖ

**అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు**

**పార్లమెంటు ప్రాంగణంలో తోపులాట**

**తన మోకాళ్లకు గాయమైందన్న ఖర్గే**

**విచారణ జరిపించాలని లోక్ సభ స్పీకర్ కు లేఖ**




అంబేద్కర్ పై కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు విపక్షాలను ఆగ్రహావేశాలకు గురిచేశాయి. ఈ నేపథ్యంలో, నేడు పార్లమెంటు ప్రాంగణం రణరంగాన్ని తలపించింది. ఎన్డీయే, ఇండియా కూటమి పక్షాల ఎంపీల మధ్య తోపులాట జరగ్గా... బీజేపీ ఎంపీలు ప్రతాప్ చంద్ర సారంగి, ముఖేశ్ రాజ్ పుత్ గాయపడ్డారు.

వీరిలో ప్రతాప్ చంద్ర సారంగికి తలకు లోతైన గాయం కావడంతో వైద్యులు కుట్లు వేశారు. ఈ ఇద్దరు ఎంపీలకు ఢిల్లీలోని రామ్ మనోహర్ లోహియా ఆసుపత్రిలో ఐసీయూలో చికిత్స అందించారు.

ఈ క్రమంలో, రాజ్యసభలో విపక్ష నేత మల్లికార్జున ఖర్గే లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. మకర్ ద్వార్ ఎంట్రన్స్ దగ్గర జరిగిన ఘర్షణ సందర్భంగా బీజేపీ ఎంపీలు తనను నెట్టివేశారని,దాంతో తాను అదుపుతప్పి కిందపడిపోయానని వెల్లడించారు.

తన మోకాళ్లకు గాయమైందని ఆ లేఖలో పేర్కొన్నారు. తన మోకాళ్లకు అప్పటికే శస్త్రచికిత్స జరిగిందని, ఇప్పుడు కిందపడడంతో గాయం ప్రభావం మోకాళ్లపై ఎక్కువగా పడిందని ఖర్గే వివరించారు. వెంటనే కాంగ్రెస్ ఎంపీలు ఓ కుర్చీ తీసుకురావడంతో దానిపై కూర్చున్నానని తెలిపారు. అక్కడ్నించి తాను కుంటుతూనే సభకు వెళ్లానని పేర్కొన్నారు.

ఈ తోపులాట ఘటనపై విచారణ జరిపించాలని తన లేఖలో డిమాండ్ చేశారు. రాజ్యసభ విపక్ష నేతపై ఇలాంటి దాడి జరగడం గర్హనీయమని వివరించారు.

# జిల్లాలో 900 పశువుల షెడ్డు నిర్మాణ లక్ష్యంగా 18.40కోట్లు మంజూరు




## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**భీమవరం చీఫ్ బ్యూరో డిసెంబర్ 19 పల్లె వెలుగు** పశువుల షెడ్ల నిర్మాణాల లక్ష్యంలో వెనుకబడిన వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి హెచ్చరించారు

గురువారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గోకులం షెడ్ల నిర్మాణాల పురోగతి, అంగన్వాడీ పిల్లలకు ఆధార్ ఎన్రోల్మెంట్, మిస్సింగ్ హౌస్ డేటా ఎన్రోల్మెంట్, హౌస్ హెూల్డ్ జియో ట్యాగింగ్, ఎన్.పి.సి.ఐ నమోదు అంశాలపై సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాలో 900 పశువుల షెడ్ల నిర్మాణ లక్ష్యంగా రూ.18.40 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, ఇప్పటివరకు ఇప్పటివరకు కేవలం 50 షెడ్లను మాత్రమే పూర్తి చేయడంపై జిల్లా కలెక్టర్ సంబంధిత సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. షెడ్ల నిర్మాణ పనులలో ప్రగతి సాధించని ఏపీవో, ఈసీ, టిఏ లపై క్రమశిక్షణ చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ గట్టిగా హెచ్చరించారు. నిర్మాణ క్రమంలో స్టేజ్ కన్వర్షన్ పురోగతి రోజు రోజుకు పెరగాలని, బేస్ మెంట్ లెవెల్ పూర్తి చేయబడినవి రూఫ్ లెయిడ్ వరకు నమోదు కావాలి అన్నారు. జిల్లా లో అత్యధికంగా పశువుల షెడ్లు మంజూరు పొందిన మండలాలు తాడేపల్లిగూడెం 64, తణుకు 57, పాలకొల్లు 53, నర్సాపురం 51, యలమంచిలి 50 ఉన్నాయన్నారు. అతి తక్కువగా మంజూరు పొందిన మండలాలు ఆకివీడు 36, పెనుగొండ 37, పెనుమంట్ర 41, ఆచంట 44, పెంటపాడు 44, ఇరగవరం 44 ఉన్నాయని తెలిపారు. జిల్లాలో మొత్తం 462 పనులకు ఎర్త్ వర్క్ పూర్తి చేయబడినవని తెలిపారు. అతి తక్కువగా అత్తిలి 6, పోడూరు 15, ఇరగవరం 17, ఉంది 19, పెంటపాడు 19 పనులు ఎర్త్ వర్క్ పూర్తి చేయబడినవని, పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. అలాగే బేస్ మెంట్ లెవెల్ పూర్తి చేయబడిన మొత్తం పనులు 256 వున్నాయని, రూఫ్ లెయిడ్ వరకు నమోదు చేయబడిన మొత్తం పనులు 31 ఉన్నాయన్నారు.

ఆధార్ ప్రత్యేక క్యాంపులను వినియోగించుకొని అంగన్వాడి పిల్లల ఆధార్ నమోదును వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో సుమారు 25 వేలు నమోదు చేయాల్సి ఉండగా చాలా తక్కువ మొత్తంలో నమోదు కావడంపై జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. డిసెంబరు చివరినాటికి ఎట్టి పరిస్థితుల్లో నూరు శాతం పూర్తి చేయాలని ఆదేశించారు.

వివిధ శాఖలు, ఇతర వెబ్సైట్ ల ద్వారా సేకరించిన మిస్సింగ్ హౌస్ హెూల్డ్ డేటా 1,60,778 ఉందని, వీటిలో ఇప్పటివరకు 28,519 వెరిఫై చేసి కేవలం 4,453 మాత్రమే నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

మిగతావారు వివిధ కారణాలతో వేరు, వేరు ప్రదేశాల్లో ఉండటంతో నమోదుకు సాధ్యపడలేదని తెలిపారు. మిగతా మిస్సింగ్ డేటాను కూడా వెరిఫై చేసి త్వరితగతిన నమోదు పూర్తి చేయాలన్నారు. అలాగే వివిధ సంక్షేమ పథకాలు అమలకు ఎన్.పి.సి.ఐ బ్యాంక్ ఎకౌంటు నమోదు 97.50 శాతం, హౌస్ హెూల్డ్ జియో ట్యాగింగ్ 96 శాతం పూర్తి చేయడం జరిగిందని, నూరు శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బి.శివన్నారాయణ రెడ్డి, డ్వామా పి.డి డాక్టర్ కే సి హెచ్ అప్పారావు, జిల్లా జి ఎస్ డబ్ల్యు ఎస్ అధికారి వై.దోసి రెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి కె.మురళీక ృష?, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, తదితరులు ఉన్నారు.

# మంత్రి నిమ్మల రామానాయుడుకి హరిరామ జోగయ్య లేఖ

పాలకొల్లు నియోజకవర్గంలో 500 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించాలని కోరుతూ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ శ్రీనివాస్ వర్మకు మాజీ మంత్రి, కాపు నేత హరిరామ జోగయ్య లేఖ రాశారు. అభివ ృద్ధి అంటే పరిపాలన భవనాలు, నివాస భవనాలు, పార్కులు, విశ్రాంతి భవనాలు నిర్మించడానికి ప్రాధాన్యత ఇవ్వడం కాదని... స్వఛమైన తాగునీరు, విద్య, వైద్యం, ఆరోగ్యం, రోడ్ల నిర్మాణం, సాగు నీరు, మురుగు కాలువల నిర్మాణం కూడా అతి ముఖ్యమైనవని చెప్పారు. ప్రస్తుత ప్రభుత్వ ప్రాధాన్యతలు వేరుగా ఉన్నాయని విమర్శించారు.

రాజ్య భవనాలు, నివాస, పరిపాలన భవనాల నిర్మాణాల పేరుతో కోట్ల రూపాయలను ఖర్చు చేయడం ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమేనని జోగయ్య విమర్శించారు. ఇది నిజమైన అభివ ృద్ధి అనిపించుకోదని చెప్పారు. నరసాపురం, భీమవరం, రాజోలు నియోజకవర్గాలకు సమదూరంలో ఉన్న పాలకొల్లు నియోజకవర్గంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించాల్సిన అవసరం ఉందని అన్నారు.

ఎవరికైనా పెద్ద వైద్య అవసరం వస్తే హైదరాబాద్ కు కానీ, వైజాగ్ కు కానీ వెళ్లాల్సి వస్తోందని చెప్పారు. ఆ ఇబ్బందుల నుంచి బయటపడటానికి ఆరోగ్యశ్రీ సదుపాయం కలిగిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అవసరం ఉందని తెలిపారు. దీనికి ప్రాధాన్యతను ఇవ్వాలని కోరారు.

# ఈ నెల 28న చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభం

పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా సికింద్రాబాద్ కు సమీపంలోని చర్లపల్లి వద్ద నిర్మించిన భారీ రైల్వే టెర్మినల్ మరికొన్ని రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి రానుంది. చర్లపల్లి రైల్వే టెర్మినల్ డిసెంబరు 28న ప్రారంభోత్సవం జరుపుకోనుంది. ఈ రైల్వే టెర్మినల్ ను రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష?వ్, కేంద్ర గనులు, బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి ప్రారంభించనున్నారు.

స్టేట్ ఆఫ్ ద ఆర్ట్ శైలిలో చర్లపల్లి రైల్వే టెర్మినల్ ను రూ.430 కోట్ల వ్యయంతో అత్యాధునికంగా నిర్మించారు. ఇందులో 9 ప్లాట్ ఫాంలు, 6 ఎస్కలేటర్లు, 2 ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, రిజర్వేషన్ కౌంటర్లు, రెగ్యులర్ టికెట్ కౌంటర్లు ఉన్నాయి. ప్రయాణికుల సౌకర్యార్థం రెస్టారెంట్లు, ఫుడ్ కోర్టులు, ఏసీ, నాన్-ఏసీ వెయిటింగ్ లాంజ్ లు కూడా ఉన్నాయి. ప్రయాణికులు ఈ స్టేషన్ లో ఉచితంగా వై-ఫై పొందవచ్చు.

చర్లపల్లి రైల్వే టెర్మినల్ నుంచి 25 రైళ్లు (25 అప్, 25 డౌన్) రాకపోకలు సాగించనున్నాయి. ప్రధానంగా, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పై ఒత్తిడి తగ్గించాలన్న ఉద్దేశంతోనే చర్లపల్లి రైల్వే టెర్మినల్ నిర్మించారు. ఇక్కడ్నించి నిత్యం 50 వేల మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తారని అంచనా.



## నైపుణ్య శిక్షణలు విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి అవకాశాలకు దోహదం పడతాయి



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 19. పల్లె వెలుగు**): నంద్యాల శాంతిరామ్ ఇంజనీరింగ్ కాలేజీ, నేరవాడలో ఎన్ఎస్డీసీ (నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్) స్పాన్సర్డ్ స్కిల్ కోర్సుల సర్టిఫికేట్ ప్రదానోత్సవం అత్యంత ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా డొమైన్ స్పెషలిస్ట్, డేటా క్వాలిటీ అనలిస్ట్, మరియు డిజైన్ ఇంజినీర్ కోర్సులను విజయవంతంగా పూర్తి చేసిన 206 మంది విద్యార్థులకు సర్టిఫికేట్లు అందజేశారు.కార్యక్రమానికి శాంతిరామ్ ఇంజనీరింగ్ కాలేజీ డాక్టర్ ఎం.వి.సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా హాజరై, సర్టిఫికేట్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, "ఈ కోర్సులు నేటి సాంకేతిక యుగంలో యువతకు ఆర్థిక స్వావలంబన సాధించే మార్గంలో ఒక పెద్ద అడుగుగా నిలుస్తాయి.విద్యార్థుల ఈ సాధనతో కళాశాల గర్విస్తోంది," అని అన్నారు.కోర్సు సమన్వయకర్త డాక్టర్ జి.సౌమ్య మాట్లాడుతూ, "ఇటువంటి నైపుణ్య శిక్షణలు విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి అవకాశాలను తెరవడానికి దోహదం చేస్తాయి. ఈ విజయవంతమైన శిక్షణా కార్యక్రమానికి మద్దతు అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు," అని తెలిపారు.

విద్యార్థులను శిక్షణనిచ్చిన శిక్షకుల జాబితాలో శిక్షకులు రాంబాబు, జావిద్ బాషా,శిక్షకులు వీ.ఎల్.చైతన్య, ఎం.శర్మిలాదేవి, పీ.భాస్కర్,శిక్షకురాలు వి.నాగమణి లు ఉన్నారు. వీరు తమ అనుభవంతో విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణ అందించారు.మొత్తం 240 మంది విద్యార్థులలో 206 మంది ఈ కోర్సులను విజయవంతంగా పూర్తి చేయగా, ఈ సంఖ్య కోర్సుల విజయాన్ని ప్రతిబింబిస్తుంది. విద్యార్థులు పొందిన నైపుణ్యాలు వారికి భారతీయ మరియు అంతర్జాతీయ ఐటీ మార్కెట్లో మంచి అవకాశాలు కల్పిస్తాయని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఓ విద్యార్థి మాట్లాడుతూ, "ఈ శిక్షణా కార్యక్రమం నాకు ప్రాక్టికల్ నాలెడ్జ్ అందించి, రాబోయే సాంకేతిక సవాళ్లను ఎదుర్కోవడానికి నన్ను సిద్ధం చేసింది," అని చెప్పారు.ఈ కార్యక్రమం విద్యార్థుల కెరీర్ అభివృద్ధికి ఒక నూతన మార్గాన్ని చూపించింది. విద్యార్థులు, శిక్షకులు, మరియు నిర్వహకుల కృషి ఈ విజయానికి నాంది పలికింది.



## సరి కొత్త రుచులతో మీ ముందుకు రానున్న లక్ష్మి వెంకటేశ్వర లాడ్జి అండ్ రెస్టారెంట్ ఏసీ




**సిరివెళ్ల ప్రతినిధి పల్లె వెలుగు డిసెంబర్ 19:-** శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర రెస్టారెంట్ లాడ్జ్ ఏసి. వారి బంపర్ ఆఫర్.

సిరివెళ్ల మెట్ట హైవే పక్కన ఉన్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర రెస్టారెంట్ %ఽ% లాడ్జ్ ఏసి వారి బంపర్ ఆఫర్ క్రిస్మస్ మరియు నూతన సంవత్సర శుభాకాంక్షలతో 22-12-2 024న మంచి రుచికరమైన భోజనం, తక్కువ ఖర్చుతో

ఓపెనింగ్ ఒక్కరోజు మాత్రమేచికెన్, మటన్ బిర్యాని బంపర్ ఆఫర్ ని సద్వినియోగం చేసుకుంటారని ఆశిస్తున్నాము.

**ఇట్లు**

లక్ష్మి వెంకటేశ్వర రెస్టారెంట్ అండ్ లాడ్జి

## అంబెడ్కర్ ని అవమానించిన అమితాషా పార్లమెంట్ సాక్షి గా క్షమాపణ చెప్పాలి

### -కేంద్ర క్యాబినెట్ నుంచి అమిత్ షాను భర్తరఫ్ చేయాలి

**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 19 పల్లె వెలుగు**:బిసి ఎస్సి ఎస్టీ మైనారిటీ విద్యార్థి యువజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వి. భరత్ కుమార్ ఆచారి గురువారం స్థానిక మద్దూర్ నగర్ లోని విద్యార్థి సమాఖ్య కార్యాలయం లో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వి. భరత్ కుమార్ ఆచారి మాట్లాడుతూ వంద కోట్ల మంది దేవాలయ%శీ% గా భావించే పార్లమెంట్ లో వంద కోట్ల మంది దేవుడి గా అభిమానించే అంబేద్కర్ గారిని అవమానకరంగా మాట్లాడిన అమితాషాని వెంటనే కేబినెట్ నుండి పార్టీ నుండి సస్పెండ్ చేయాలి అని లేని పక్షం లో జరగబోయే జమిలి లో బిజెపి కమలం కమిలి పోతాది అని హేచ్చరించారు, ఇప్పటి వరకు బ్రాహ్మనేతరుల మీద దాడి చేస్తూ నేడు డైరెక్ట్ గా అంబేద్కర్ నే టార్గెట్ చేస్తూ దేశ%శీ% లో అంబెద్కర్ పేరు చరిత్ర ను కనుమరుగు చేసేలా బిజెపి కుట్రలు పన్నుతోందని ఆవేదన వ్యక్తం చేసారు. అంబానీ అదాని లకు ఊడిగం చేసే అమిత్ షా కి అంబెద్కర్ అంటె పేరు కాదు రాజ్యాంగ రూపకర్త, దేశ ప్రజలకు రాజ్యాంగ రూపం లో స్వచ్ఛ సమానత్వం కల్పించిన నాయకుడు అని గుర్తు రాకపోవడం దారుణం అని తెలిపారు, సప్త సముద్రాలూ అవుతల అంబేద్కర్ ను విదేశాలు నెత్తిన పెట్టుకుంటే మనదేశం లో నాయకులు ఈ విధంగా మాట్లాడటం సిగ్గుచేటని



ఆవేదన వ్యక్తం చేశారు, వెంటనే అమితాషా తన మాటలను వెనక్కి తీసుకొని క్షమాపణ చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు శేఖర్ నాయుడు, కార్యదర్శి మద్దిలేటీ మాదిగ, సుంకన్న, రాజు మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయ వరిలో పంటకోత ప్రయోగం...

### సహజ ఎరువులతో సుస్థిర వ్యవసాయం...



**వెలుగోడు డిసెంబర్ 19 పల్లె వెలుగు** వెలుగోడు మండలం గుంతకందల గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతి ద్వారా సాగు చేసిన వరి పంటలో పంట కోత ప్రయోగాలు ఏవో పవన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా పండించిన పంటల దిగుబడి మొదట రెండు సంవత్సరాలు సాధారణ దిగుబడి కన్నా తక్కువ ఉన్న తదుపరి మూడవ ఏడాది నుండి మంచి దిగుబడులు వస్తాయని తెలిపారు. గుంతకందల గ్రామంలో 51,52 సర్వే నెంబర్లలో సుంకరి సుబ్బరాయుడు అను రైతు పొలంలో సాగు చేసిన వరి పంటలో పంట కోత ప్రయోగాలు చేయగా 5%ఽ%5 చదరపు మీటర్లు గాను 24 కేజీలు దిగుబడి రాగా ఎకరానికి 47 బస్తాలు దిగుబడి వచ్చిందని తెలిపారు, రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా సేంద్రియ ఎరువులు సహజ ఎరువులు వాడి ఆరోగ్యవంతమైన ఆహార ఉత్పత్తులు పండించాలని రైతులను ఏవో కోరారు.

ఈ కార్యక్రమంలో ఏవోతో పాటు ఏఈఓ అ%శ్%జిత్ కుమార్ రెడ్డి వ్యవసాయ విస్తరణ సిబ్బంది అప్సర్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎన్.ఎఫ్ మహబూబ్ బాషా, నాగరాజు, నజీర్ ఐ సి ఆర్ పి లు కృష్ణ?స్వామి, శ్రీనివాసులు, సామేశ్వరమ్మ, హేమలత పలువురు రైతులు పాల్గొన్నారు.



## సైబర్ క్రైమ్ నేరాలపై విస్తృతంగా తనిఖీలు



**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 19 . పల్లె వెలుగు**:నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం మరియు మద్యం,ఇసుక,గంజాయి ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా జరుగకుండా నియంత్రించుటకు,శాంతిభద్రతల పరిరక్షణ కొరకు ప్రతిరోజు క్రమం తప్పకుండా విజిబుల్ పోలిసింగ్ నిర్వహించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బంది వాహనాల తనిఖీలు మరియు వివిద పోలీసు స్టేషన్ ల పరిదిలో గ్రామాలు/పట్టణాలలో సైబర్ క్రైమ్ నేరాలపై విశ్రుతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.జిల్లాలో సైబర్ క్రైమ్ నేరాల నియంత్రణ కొరకు వివిద పోలీసు స్టేషన్ ల పరిదిలో గ్రామాలు/పట్టణాలలో విజిబుల్ పోలిసింగ్ లో భాగంగా పోలీసు అధికారులు వారి సిబ్బంది సహాయంతో అవగాహన కార్యాక్రమాలు ఏర్పాటు చేసి సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి మోసపోవద్దని,మియొక్క వ్యక్తిగత వివరాలు అనగా ఓ టి పి,బ్యాంక్ వివరాలు,ఫోటోలు ,అధార్ వివరాలు మొదలగునవి ఎవ్వరికీ పంపరాదని,ఎవరైనా మోసపోతే 1930 నెంబర్ కి లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ లో గాని మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కి వెళ్ళి గాని ఫిర్యాదు చేయాలని తెలియజేశారు. జిల్లా పోలీసులు రోడ్డు ప్రమాదాలపై



విశ్రుతంగా అవగాహన కల్పిస్తున్నా నిభందనలు ఉల్లంఘించిన వారిపై మోటారు వాహన చట్టాన్ని ఉపయోగించి గడిచిన 24 గంటల్లో డ్రైవింగ్ లైసెన్స్ మరియు వాహన ధ్రువపత్రాలు లేకుండా వాహనాలు నడిపే 413 మందిని గుర్తించి 1,51,805/- రూపాయలను జరిమానా విధించడం జరిగింది మరియు మద్యం సేవించి వాహనాలు నడిపే 15 మందిని గుర్తించి వారి వాహానాలను తదుపరిచర్య నిమిత్తం స్వాధీనం చేసుకోవడం జరిగింది.

## అమిత్ షా వ్యాఖ్యలను ఖండిస్తూ శ్రీనివాస్ సెంటర్లో ధర్నా





**నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 19 . పల్లె వెలుగు**):డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కించపరుస్తూ కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ నంద్యాల పట్టణంలోని శ్రీనివాస సెంటర్లో ధర్నా నిర్వహించడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు తెలిపారు .సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ అధ్యక్షతన ధర్నా నిర్వహించడం జరిగింది .ఈ ధర్నాలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి సుంకయ్య భాస్కర్ జి నాగరాముడు ఏ ధనుంజయ్ పాల్గొనడం జరిగింది .అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మార్చాలని దురుద్దేశంతో మోడీ అమిత్ షా నేతృత్వంలో మతవాదాన్ని నెత్తికెత్తుకుని బిజెపి పాలకులు వ్యవహరిస్తున్నారని అన్నారు అంబేద్కర్ కు బదులు ఏ హిందూ దేవుడినైనా తలుసుకుంటే స్వర్గానికి వెళతారని వ్యాఖ్యానించడం దుర్మార్గమని అన్నారు .సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సభ్యులు బాబా ఫక్రుద్దీన్ సుంకయ్య నాగరాముడు ధనుంజయ్ మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగ రూపకల్పన చేసిన నిర్మాత దళిత ముద్దుబిడ్డ అయినా డాక్టర్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని అవమానించడం అంటే దేశ ప్రజలను అవమానించడమే అని అన్నారు .తక్షణమే అమీషాను పార్లమెంటు నుండి బర్తడే చేసి దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న మహానంది సిపిఐ మండల నాయకులు సామేలు వెంకటేశ్వర్లు గోస్పాడు సిపిఐ మండల నాయకులు హరినాథ్ జిలాని ఆళ్లగడ్డ సిపిఐ నాయకులు నరసింహులు ఇసుకపల్లి సిపిఐ నాయకులు మధు పాములేటి ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిన్న ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి సురేష్ పట్టణ ఏఐవైఎఫ్ నాయకులు రవికుమార్ విషు? సిపిఐ ఏఐటీయూసీ నాయకులు వందమంది పాల్గొనడం జరిగింది.

## రెవెన్యూ సదస్సుకు 7 వినతులు



**కొత్తపల్లి: డిసెంబర్ 19 పల్లె వెలుగు** మండల పరిధిలోని గుమ్మడాపురం గ్రామ పంచాయతీలో గురువారం నిర్వహించిన రెవెన్యూ గ్రామ సదస్సులో 7 వినతులు వచ్చాయని తహసీల్దార్ ఉమారాణి సూచించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతు సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. భూమి కొలతలు, వారసుల పేర్లు, సరిహద్దు కొలతలు, ఆన్లైన్ నమోదులో సమస్యలు, భూ విస్తీర్ణ?ంలో తేడాలు, తదితర వాటిపై దరఖాస్తులు స్వీకరించామన్నారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు రెవెన్యూ సిబ్బంది కృషిచేయాలని సూచించారు. గ్రామాల్లో రెవెన్యూ సదస్సుల ద్వారా ఎటువంటి భూ సమస్యకైనా పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచు నక్క విజయ్కుమార్, రైతులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాల ఫలితమే హిందూ - ముస్లిం ఐక్యత కు నాంది.ఇన్సాఫ్.



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 19 . పల్లె వెలుగు ):దేశ స్వాతంత్ర ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన త్యాగపూరిత ఫలితాలే హిందూ ముస్లిం ఐక్యతకు నాందని స్వాతంత్ర సమరయోధులు యువ కిశోరులు. అష్ఫాఖుల్లా ఖాన్. పండిత రాంప్రసాద్ బిస్మిల్ 97వ వర్ధంతి సందర్భంగా ఇన్సాఫ్ కమిటీ ఆధ్వర్యంలోస్థానిక సిపిఐ కార్యాలయంలో వారి చిత్రపటాలకు ఇన్సాఫ్ రాష్ట్ర నాయకులు. ఎస్ రియాజ్..ఎస్ బాబా ఫక్రుద్దీన్.ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సుంకయ్య ఎస్.జిలాని భాష పూలమాల లేసి నివాళులర్పించడం జరిగిందని ఇన్సాఫ్ పట్టణ కన్వీనర్ ఎస్ కలాం తెలిపారు.ఈ కార్యక్రమంలో.సిపిఐ జిల్లా కార్యదర్శి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నంద్యాల పట్టణ అధ్యక్షులు మా భాష. సిపిఐ మండల కార్యదర్శి హరినాథ్.సిపిఐ నాయకులు ఎస్. డప్పు. ఖలీల్.సూర్య బాబు. ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య.జిల్లా నాయకులు తుపాకుల వెంకటేశ్వర్లు.గిరిజన నాయకులు లక్ష్మయ్య.ఆంజనేయులు. తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా పై నాయకులు మాట్లాడుతూ దేశంలో స్వాతంత్ర కోసం పోరాట ఉద్యమాలు జరుగుతున్న రోజుల్లో

1927 డిసెంబర్ 19న బ్రిటిషర్లచే ఉరి తీయబడిన అమరవీరులు, భారత స్వాతంత్ర్య సమరయోధులు, విప్లవకారులు

అషాఖుల్లా ఖాన్.

పండిత రాంప్రసాద్ బిస్మిల్ ల మధ్యన చాలా పోలికలు ఉన్నాయని ఇరువురు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం షాజహాన్పూర్ కు చెందినవారు. పాఠశాలలో చదువుతున్నప్పుడే విప్లవ భావాలు ఆలవడ్డాయని

ఇరువురు మధ్యలోనే చదువు మానేయడము జరిగిందని ఇరువురు ఒకే విప్లవోద్యమ సంస్థలో సభ్యులయ్యారని

బ్రిటిష్ వ్యతిరేక కార్యకలాపాలలో ఇరువురు చురుగ్గా పాల్గొన్నారని

ఆంగ్లేయులను కలవరపెట్టిన "కాకొరి రైలు దోపిడీ" సంఘటనలో ఇరువురు ప్రధాన పాత్ర నిర్వహించారని

ఆంగ్ల ప్రభుత్వం ఇరువురికి ఉరి శిక్ష విధించిండము జరిగిందని అన్నారు.

పండిత రాంప్రసాద్ బిస్మిల్ ను గోరఖ్పూర్ జైలులో, అషాఖుల్లా ఖాన్ ను ఫైజాబాద్ జైలులో ఒకేరోజు, ఒకే సమయాన ఆంగ్లేయులు ఉరి తీశారని

జీవిత పర్యంతం ఈ ఇరువురు హిందూ - ముస్లిం ఐక్యతకు ప్రతీకలుగా నిలిచారు.

అందువల్ల డిసెంబర్ 19న హిందూ - ముస్లిం ఐక్యతా దినోత్సవం జరుపుకుంటూ ఆ అమర వీరుల త్యాగాలను గుర్తు చేసుకోవాలని పై నాయకులు పిలుపునిచ్చారు.

## భక్త జన సందోహంతో అయ్యప్ప స్వామి పడిపుజోత్సవం.



బేతంచెర్ల డిసెంబర్ 19 పల్లె వెలుగు బేతంచెర్ల పట్టణం బేతంచెర్ల నుండి నంద్యాల కు పోవు రహదారిలో ఉన్న అయ్యప్ప స్వామి గుడిలో, మార్గ శిర మాసంను పురస్కరించుకొని, అయ్యప్పస్వామి గురుస్వాములు, మాలాధారులు అయ్యప్ప స్వామి సంకీర్తల నడుమ భారీ భక్త జన సందోహంతో, కన్నుల పండువంగా ప్రత్యేక పూజలతో అయ్యప్ప గుడిలో పడి పూజా కార్యక్రమం ను అంగ రంగంగ వైభవంగా బుధవారం రాత్రి నిర్వహించడం జరిగింది.

## అమ్ముడుపోని పశుగ్రాసం

### -ఎకరం గడ్డి కేవలం రూ.500 నుంచి 1000లోపే.



కొత్తపల్లి: డిసెంబర్ 19 పల్లె వెలుగు ఆరుగాలం కష్టించి, ఎంతో శ్రమపడి రైతన్నలు పంటలు సాగుచేసి పండిస్తారు. అయితే ప్రకృతి వైపరిత్యాల కారణంగా కర్షకులకు నష్టమే వాటిల్లుతుంది. తుఫాన్ల కారణంగా పంటలు నేల వాలడం, ధాన్యం దెబ్బతినడం, దాంతో దిగుబడి తగ్గిపోవడం జరుగుతుంది. దీంతో పాటు ధరకూడా కుంచించుకు పోవడంతో తీవ్ర ఆందోళనలో రైతన్నలు ఉన్నారు. దీనికి తోడు పంట కాలం పూర్తి అయ్యాకా ఎక్కువగా అమ్ముడుపోతుందన్న పశుగ్రాసం కాస్తా అమ్ముడుపోకపోవడం రైతన్నలను దిగ్రారేతికి గురిచేస్తుంది. ఎకరం గడ్డి కేవలం రూ.500 నుంచి రూ.1000 లోపే అమ్ముడుపోతుంది. దీంతో వరికోతలకు రైతులఖర్చుచేసి మొత్తం పశుగ్రాసం ఎక్కువధరకు అమ్ముడుపోతే వస్తాయిలే అనుకున సమయంలో పశుగ్రాసం అమ్ముడుపోకపోవడంతో రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇతర గ్రామాలకు పశుగ్రాసం తరలించినా గాని ట్రాక్టర్ గడ్డి రూ.5000 లోపు అమ్ముడుపోతుందని అమ్మకందారులు వాపోతున్నారు. ట్రాక్టర్ తరలించిన డీజిల్ ఖర్చులు, కూడా రావడంలేదని తెలుపుతున్నారు. గత ఏడాది ఒక ఎకరం గడ్డి రూ.5వేల నుంచి 6 వేల రూపాయాల వరకు అమ్ముడుపోయిందని ఇంతదారుణంగా రేటు పడిపోవడం ఇదే మొదటి సారిఅని వ్యాపారస్తులు వాపోతున్నారు.



## భారతదేశ ప్రజలకు అంబేద్కర్ వాదులకు అమిత్ షా క్షమాపణ చెప్పాలి



**-కేంద్ర క్యాబినెట్ నుంచి అమిత్ షాను తక్షణమే తొలగించాలి**

**-అంబేద్కర్ అవమానిస్తే దేశం సహించదు!**

**-బిజెపి యొక్క నిర?యాలు మాటలు మితిమీరిపోతున్నాయి**

**-ఏఐసిసి మెంబర్ కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ జిల్లా డిసిసి అధ్యక్షులు జై లక్ష్మీ నరసింహ యాదవ్**

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 19 . పల్లె వెలుగు ):పాణ్యం నియోజకవర్గం కల్లూరు నంద్యాల చెక్ పోస్ట్ దామోదర్ సంజీవ భవనంలో లక్ష్మీ నరసింహ యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ మానవుల గౌరవానికి అంబేద్కర్ ప్రతీక అన్నారు.అంబేద్కర్ యొక్క చరిత్రను తుడిచిపెట్టి కుట్ర చేస్తున్నారు. లక్ష్మి నరసింహ యాదవ్ గారు మాట్లాడుతూ అంబేద్కర్ ఈ దేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మహానుభావుడు ఈరోజు ప్రతి ఒక్కరు స్వేఛగా మాట్లాడుతున్నారు,స్వేఛగా తిరుగుతున్నారు .అంటే అంబేద్కర్ యొక్క రాజ్యాంగ ఫలితాల వలన అలాంటి మహానుభావుడిని పార్లమెంట్ సాక్షిగా అవహేళన చేస్తూ కేంద్రమంత్రి అమిత్ షా మాట్లాడడం దుర్మార్గమైన చర్య బిజెపి ప్రభుత్వం ఒంటెద్దు పోకడతో పరిపాలన చేస్తుందని ప్రజలను గౌరవించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుదామనే ఆలోచన లేదు. వ్యక్తుల యొక్క అవసరాల కోసం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ ఈ పది సంవత్సరాల్లో పరిపాలన కొనసాగించారు. వారికి రాజ్యాంగం అన్న, ప్రజాస్వామ్యం అన్న విలువలేదు. మన దేశంలో ఎంతోమంది నోరులేని వారికి అభాగ్యులకు అంబేద్కర్ గారు కొన్ని హక్కులు ఇచ్చారు. ఈరోజు రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న బిజెపికి వ్యతిరేకంగా ప్రజలు పోరాటం చేయాలని అంబేద్కర్ వాదులు,పూలే వాదులు, ఇలాంటి వాటిపైన నిరసనలు తెలపాలని కోరారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసిన అమిత్ షా ను తక్షణమే మంత్రి పదవి నుంచి తొలగించాలి అంబేద్కర్ ను అవమానించినందుకు అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలని, భారత రాజ్యాంగానికి ఇది ఘోర అవమానమని - దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ ప్రజల మనోభావాలు తీవ్రంగా దెబ్బతీసినట్లే.

అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుస్మృతిని ..

అమలు చేసేందుకు సంఘ్ పరివార్ కుట్రలో భాగమే ఇదంతా.

మనుస్మృతిని బీజేపీ విశ్వసిస్తుంది కాబట్టే అనుక్షణం రాజ్యాంగంపై దాడి చేస్తోంది.

రాజ్యాంగ నిర్మాతను ప్రతి సారి హేళన చేస్తోంది.

మన రాజ్యాంగం మీద, మన జాతీయ జెండా మీద బీజేపీకి గౌరవం లేదని మరోసారి నిరూపితం

లక్ష్మినరసింహ యాదవ్ గారు మీడియా ముఖంగా తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పిసిసి మెంబర్ పఠాన్ అబీబ్ ఖాన్ మైనార్టీ జిల్లా అధ్యక్షులు జాకీర్ హుస్సేన్ పాణ్యం అర్బన్ 16వాట్ల సమన్వయకర్త జిల్లా ప్రధాన కార్యదర్శి రజాక్ వలి కల్లూరు మండల అధ్యక్షులు చిన్నయ్య ఓర్వకల్లు మండల అధ్యక్షులు విశ్వేశ్వర్ రెడ్డి మధు తదితరులు పాల్గొన్నారు.

## వనరులను కాపాడుకోవడంలో ప్రతి ఒక్కరూ తమ వంతుగా కృషి చేయాలి

నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 19 . పల్లె వెలుగు ):నంద్యాల స్థానిక రామకృష? డిగ్రీ కళాశాల నందు గురువారం నాడు జాతీయ శక్తి పరిరక్షణ దినోత్సవం(నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ డే) అనే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జి. సుధాకర్ కుమార్ (సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్, నంద్యాల), జి. శ్రీనివాసుల రెడ్డి (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్ నంద్యాల), పి. రమేష్ కుమార్ (డెప్టిపూట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్ నంద్యాల),జి.రామయ్య (అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ), కళాశాల డైరెక్టర్ జి.హేమంత్ రెడ్డి మరియు కళాశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.కళాశాల డైరెక్టర్ జి. హేమంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం, భారతదేశం డిసెంబర్ 14న నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్‌ను పాటిస్తుంది. నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ డే అనేది ఇంధన పొదుపు ప్రాముఖ్యత గురించి భారతదేశంలోని ప్రజలలో అవగాహన కల్పించడం శక్తి వృధాను తగ్గించడం, వనరులను కాపాడుకోవడంలో ప్రజలు ప్రతి ఒక్కరూ తమ వంతుగా కృషి చేయాలి, ప్రతిరోజు మనం మనకి తెలియకుండానే ఎన్నో విధాలుగా శక్తిని వృధా చేస్తున్నాం. మన భూమి మీద ఉన్న సహజ వనరులను కాలుష్యం చేయడం వల్ల గ్లోబల్ వార్మింగ్ ఏర్పడుతుంది. ఈ గ్లోబల్ వార్మింగ్ మన భూమికి ఎంతో నష్టం చేస్తుంది. సహజ వనరులైన నీరు, గాలి, నేల వంటి వాటిని మనమే కాలుష్యం చేస్తున్నాం.బొగ్గు మనకి కావాలి అందుకోసం భూమిని తవ్వి తీసుకుంటున్నాం,తర్వాత ఆ భూమిని అలాగే వదిలేస్తున్నాం,అందువల్లనే మనకి భూకంపాలు వస్తున్నాయి.మనం ఇలాగే సహజ వనరులను నాశనం చేసుకుంటూ వెళ్తే మన భావితరాలకు అందించడానికి ఏమి ఉండదు.మనం శక్తిని పొదుపు చేసే మార్గాలను ఉపయోగించాలి, సౌర శక్తి అనేది సూర్యుని నుంచి వచ్చే శక్తి ఇటువంటి సహజ పద్ధతులను ఉపయోగించడం వల్ల మనం ఎనర్జీని కాపాడుకోగలం, మన కళాశాలలో కూడా చాలా సంవత్సరాల నుండి సౌర శక్తిని ఉపయోగిస్తున్నాం ఇది ఒక సహజ ప్రక్రియ సూర్యుని నుంచి వెలువడే కిరణాల నుంచి ఈ శక్తి తయారవుతుంది, సాధ్యమైనంత వరకు ఎనర్జీని కాపాడే ప్రయత్నాలు చేస్తున్నాము. మీరు కూడా మీ వంతుగా ఇటువంటి సహజ వనరులను, ఎనర్జీని కాపాడే ప్రయత్నాలు చేయాలి అది ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.ముఖ్యఅతిథి జి. శ్రీనివాసుల రెడ్డి (ఎగ్జిక్యూటివ్ఇంజనీర్, ఆపరేషన్ నంద్యాల) మాట్లాడుతూ మన నిత్య జీవితంలో మనం ఎలక్ట్రిసిటీ లేకుండా జీవనం సాగించలేకపోతున్నాం. ఉదయం లేచినప్పటి నుంచి ప్రతిక్షణం విద్యుత్ నీ ఉపయోగిస్తూనే ఉంటాం. అలా ఉపయోగించడంలో మనకు తెలియకుండానే దానిని ఎంతో వృధా చేస్తున్నాం, అవసరం లేకపోయినా లైట్లు, ఫ్యాన్స్ వేయడం ,బయటికి వెళ్లేటప్పుడు వాటిని ఆఫ్ చేయకపోవడం ఇలా మనకు తెలియకుండానే ఎంతో వృధా చేస్తున్నాం. వీటివల్ల తరువాత తరానికి నష్టం వాటిల్లుతుంది అది గ్రహించలేకపోతున్నాం, విద్యుత్ని మనం వృధా చేసినంత సులభం కాదు దాన్ని మళ్ళీ తిరిగి ఉత్పత్తి చేయడం,నేను అందులో పని చేశాను కాబట్టి నాకు తెలుసు అది ఎంత కష్టమైన పని అనేది .మనం సాధ్యమైనంత వరకు ఎనర్జీని సేవ్ చేయాలి, ఇలానే ఉపయోగించుకుంటూ దానిని వృధా చేసుకుంటూ వెళ్తే మన భావితరాలు ఎంతో బాధ పడాల్సిన పరిస్థితి వస్తుంది.కాబట్టి ఇది ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి ఎనర్జీని, సహజ వనరులను కాపాడుకుంటూ వాటిని రక్షించాలి అని తెలిపారు.ముఖ్యఅతిథి జి. సుధాకర్ కుమార్ (సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆపరేషన్ నంద్యాల) మాట్లాడుతూ 1991లో ఈ జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం ప్రారంభించబడింది. 2001వ సంవత్సరంలో భారత ప్రభుత్వ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ ఇంధన పొదుపు చట్టాన్ని తీసుకురావడమేకాకుండా, ప్రతి సంవత్సరం జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం నిర్వహిస్తుంది. సహజ వనరులు మరియు ఇంధనాలను కాపాడుకోవడం మనందరి బాధ్యత,వాటిని కాపాడుకుంటేనే రేపటి తరంకి వాటి గురించి తెలుస్తుంది.మనం మనకి తెలియకుండానే ఎన్నో విధాలుగా సహజ వనరులను, ఎనర్జీని వృధా చేస్తున్నాం. వీటిపై ప్రతి ఒక్కరికి అవగాహన కలగాలి అందుకే మేము కొన్ని కళాశాలలకు, పాఠశాలలకు వెళ్లి అక్కడ పిల్లలకు వీటి గురించి తెలియజేసేలా ప్రయత్నించాము. రేపటి తరం జీవించడానికి వీటి అవసరం ఎంతో ఉంది అటువంటి అప్పుడు మనం వీటిని కాపాడుకోవడం అనేది ఎంతో ముఖ్యమైనది,మా చిన్న వయసులో మాకు ఎటువంటి విద్యుత్ సౌకర్యాలు లేవు అప్పటికి ఇప్పటికే ఎంతో మార్పులు వచ్చాయి, ఇప్పుడు విద్యుత్ లేకుండా కొద్దిసేపు కూడా ఉండడం చాలా కష్టం అటువంటిది మనం వీటిని ఇలాగే వృధా చేసుకుంటూ వెళ్తే భవిష్యత్తులో ఎన్నో కష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుంది,కాబట్టి మీరు వీటిపై అవగాహన కల్పించుకుని అందరికీ తెలియజేసి వీటిని రక్షించి ప్రయత్నం చేయాలి అని తెలిపారు.




ముఖ్యఅతిథి పి. రమేష్ కుమార్ గారు మాట్లాడుతూ బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్సీ డిపార్ట్మెంట్ వారు 1991 నుంచి ప్రతి సంవత్సరం డిసెంబర్ 14వ తేదీన ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. దీనిపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించడం వాటిని రక్షించుకోవడం ముఖ్య ఉద్దేశం, మనం ఇలాగే ఎనర్జీని కాపాడుకోకుండా వృధా చేసుకుంటూ వెళ్తే మన భావితరాలు ఎంతో బాధపడవలసి వస్తుంది. మన నిత్య అవసరాల్లో విద్యుత్ లేకుండా జీవించడం చాలా కష్టం, కానీ మనం ఉపయోగించే వాటిలోనే కొంచెం మన అనవసర పనులను తగ్గించి కొంచెం తక్కువ ఉపయోగించడం అలవాటు చేసుకోవాలి , తక్కువ ఎనర్జీ అవసరమయ్యే లైట్స్ ని ఉపయోగించడం, సోలార్ ఎనర్జీని ఉపయోగించడం వంటి వాటి వల్ల ఎనర్జీ సేవ్ అయ్యే అవకాశం ఉంది, ఇటువంటి కొన్ని పనులు చేయడం వల్ల మనం ఎనర్జీని మరియు ఇంధనాలను, సహజ వనరులను కాపాడుకోగలుగుతాము అని తెలిపారు. ముఖ్యఅతితి రామయ్య మాట్లాడుతూ ఈ నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ డే ముఖ్య ఉద్దేశం ఎనర్జీ మరియు విద్యుత్ పొదుపు చేయడం. ఇది పొదుపు చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత, మనం వీటిని పొదుపు చేయకుండా వృధా చేసుకుంటూ వెళ్తే భవిష్యత్తులో బాధపడాల్సిందే మనమే, మనం వీటిని కాపాడడం కోసం పెద్దపెద్ద పనులు చేయాల్సిన అవసరం లేదు మన నిత్యవసరంలో మనం ఉపయోగించే వాటిని కొంచెం తక్కువగా ఉపయోగించి, మనకి అవసరం లేకుంటే లైట్స్ ఆఫ్ చేయడం,సోలార్ ఎనర్జీ ఇది ఒక సహజ ప్రక్రియ సూర్యుడు నుంచి వెలువడే కిరణాలను నుంచి ఈ శక్తి తయారవుతుంది ఇదే కొన్ని సంవత్సరాల నుంచి మన ఈ కళాశాలలో చైర్మన్ ప్రొఫెసర్ జి .రామకృషా?రెడ్డి ఉపయోగిస్తున్నారు, ఇందువల్ల కూడా ఎనర్జీ అనేది మనం కాపాడినట్లే అవుతుంది ఇటువంటి కొన్ని పనుల వల్ల మనం ఎనర్జీని కాపాడగలం ఇది అందరూ పాటించాలి అని తెలిపారు.కార్యక్రమం విచ్చేసినటువంటి ముఖ్య అతిధులైన జి. సుధాకర్ కుమార్ , శ్రీ జి. శ్రీనివాసుల రెడ్డి , పి. రమేష్ కుమార్ , జి. రామయ్య ని సన్మానించి, జాతీయ గేయ ఆలాపనతో కార్యక్రమం ముగిసింది.

# మన నంద్యాలలో కిసాన్ మేళా




## సేంద్రియ వ్యవసాయం మానవాళికిజీవామృతం

**ఆళ్లగడ్డ న్యూస్:** సేంద్రీయ ఎరువులతో పండించిన పంటలు మానవాళికి జీవా అమ ృతం వంటిదని వినూత్న ఆగ్రోటిక్ ఎల్.ఎల్. పి జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్ ,ఎ జియం. శ్రీనివాస్ రెడ్డిలు పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలోని ఆచార్య ఎన్జీరంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ జిల్లా ఆర్ ఏ ఆర్ ఎస్ ప్రాంగణంలో నిర్వహించిన కీసాన్ మేళా కార్యక్రమం లో వినూత్న ఆగ్రోటెక్ ఎల్ఎల్ పి జనరల్ మేనేజర్ రాజేష్ కుమార్,ఏజిఎం.శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య అతిథులుగా రాష్ట్ర గౌరవ మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి, ఎన్ ఎండి ఫారూక్, ఎమ్మెల్యే గిత్త జయ సూర్య, గౌరు చరిత, టీజీ భరత్, జిల్లా కలెక్టర్ రాజకుమారి, జిల్లా వ్యవసాయ అధికారి వైబి మురళీక ృష?, సహా పరిశోధన సంచాలకులు , అత్యల్ప వర్షపాత ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన అధికారి డాక్టర్ ఎం జాన్సన్ ,జిల్లా డిపి ఎం , తదితరులుపాల్గొన్నారు. ఈ సందరరేగా సేంద్రియ వ్యవసాయంపై అవగాహన పెంచడానికి రైతులు తమ అనుభవాలను పంచుకున్నారు.

అనంతరం వినూత్న ఆగ్రోటెక్ ఎల్ పి జి ఎం రాజేష్ కుమార్ మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయం, సేంద్రియ ఎరువులు, వాటి ఉపయోగాలు, రైతులు పంటలకు ఎలాంటి మందులు పిచికారి చేయాలి, వాటిపై అవగాహన తదితర అంశాలపై రైతన్నలకు వివరించారు, ఎన్ఎఫ్ విస్తరణకు అవసరమైన ఇన్పుట్స్ మరియు వివిధ ఉత్పత్తులను స్టాల్ ప్రదర్శన ద్వారా పరిచయం చేశారు.సేంద్రియ ఎరువులు వాడటం వల్ల భూమిలో భూసారం పెరిగి పంటలు అధిగ దిగుబడులు వస్తాయన్నారు. తద్వారా రైతన్నలు ఆర్థికంగా అభివ ృద్ధి చెందటానికి అవకాశం ఉందన్నారు."వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" సంస్థ రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా "యోధ సేంద్రియ ఎరువులు, యోధ సి ఎం ఎస్ జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్, గ్రో హై గ్రాన్యూల్స్, గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో, తులిప్, యువరాజ్, డైనమైట్, జనని, ట్రిగర్ , టర్బో కే జి ఎఫ్6, రోషిని, ఉజ్వల్ , త్రిసూల్, ధర్మవీర్ , రత్నా, ప ృధ్వీరాజ్, తిరంగా, నైట్స్, త్రిలోక్, ఇగ్నిస్ 5 అవనీ న్యూట్రిన్, అవనీ గోల్డ్, అవనీ జింక్ ప్లస్ (జెడ్33%ఎస్15%), అవనీ న్యూట్రిసోల్ కే ఎం ఎస్-22.18.20), అవనీ కాబన్, అవనీ సీ గోల్డ్ (పౌడర్/గ్రానువాల్స్) , అవనీ సీ గోల్డ్ (లిక్విడ్), అగ్ని, విభా ప్లస్, వాల్ట్, ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివ ృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు.

"వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ఏ ఎస్ ఎం మోహన్, మార్కెటింగ్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ బిల్లా రాజేష్ యాదవ్, భాష ,ప్రవీణ్, ఆయా మండలాలవ్యవసాయ విస్తరణ అధికారులు, ప్రతినిధులు, రైతు సోదరులు, తదితరులు పాల్గొన్నారు

# భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

### కలెక్టర్ : రాజ కుమారి




**ప్యాపిలి డిసెంబర్ 19 పల్లె వెలుగు** అపరిస్కృతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజ కుమారి అన్నారు. మండల పరిధిలోని బూరుగుల గ్రామ సచివాలయం లో గురువారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో నంద్యాల జిల్లా కలెక్టర్ రాజ కుమారి, రాష్ట్ర గొర్రెల ,మేకల సంఘం ఫెడరేషన్ చైర్మన్ వై. నాగేశ్వరరావు యాదవ్ లు పాల్గొన్నారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారదర్శకమైన పాలన అందించాలనే సదుద్దేశంతో నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మీ భూమి- మీ హక్కు పేరుతో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తుందన్నారు . రెవిన్యూసదస్సు లో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని , ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రైతులను బెంబేలెత్తించిందని , రైతులకు రుణాలు ఇచ్చి డ్రిప్ ఇరిగేషన్ను సబ్సిడీలో అందించిన ప్రభుత్వం టిడిపి ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డోన్ ఆర్డిఓ, ప్యాపిలి ఎంపీడీవో శ్రీనివాసరావు , తహసిల్దార్ భారతి ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులు భూ సమస్యల పరిస్కారానికి వేదిక రీసర్వేలో సమస్యల పై దరఖాస్తు చేసుకోండి

### ఆర్డీవో సి విశ్వనాథ్

**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 19 పల్లె వెలుగు**

రెవెన్యూ సదస్సులు భూ సమస్యల పరిస్కారానికి వేదిక అని ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని మీ భూ సమస్యలు పరిష్కరించుకోవాలని నంద్యాలఆర్డీవో సి విశ్వనాథ్ తెలిపారు. గురువారం ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద చింతకుంటలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ రెవెన్యూ సదస్సులో నంద్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి సి విశ్వనాథ్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యలు వున్నవారు రెవెన్యూ సదస్సు లలో పరిష్కరించుకొనుటకు మంచి అవకాశమని ఈ అవకాశలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే గత ప్రభుత్వం చేపట్టిన రీ సర్వేలో లోటుపాట్లు రెవెన్యూ సదస్సులలో రైతులు దరఖాస్తు చేసుకోవడం ద్వారా సమస్యను పరిష్కరించు కోవచ్చనీ ఆయన తెలిపారు. అనంతరం తహసిల్దార్ జ్యోతి రత్నకుమారి మాట్లాడుతూ రెవెన్యూ సదస్సు ద్వారా రైతులు భూ సమస్యలను పరిష్కరించుకునే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ ఆమె తెలిపారు. అనంతరం సదస్సులో వచ్చిన అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులకు పార్వడ్ చేసి రసీదులు



అందించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్, ఆర్ ఐ, వి ఆర్ ఒ లు, సర్వేయర్, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రాజనగరం లో ఈ నెల 21, 22 వ తేదీలలో మెగా మెడికల్ క్యాంప్.

### ఉత్తర అమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో రెండు రోజులు వైద్య సేవలు.


### ప్రముఖ వ్యాపారవేత్త మాలపాటి పుల్లయ్య చౌదరి.



**సిరివెళ్ల ,డిసెంబర్ 19,పల్లె వెలుగు :** మండల పరిధిలోని గుంపుర మాన్ దిన్నె మజరా రాజన గరం గ్రామంలో డిసెంబర్ 21, 22వ తేదీ మెగా మెడికల్ క్యాంపు నిర్వహి స్తున్నట్లు ప్రముఖ వ్యాపారవేత్త మాల పాటి పుల్లయ్య చౌదరి పేర్కొ న్నారు.ఈ సందరరేగాఆయన మాట్లాడుతూ బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ హైదరా బాద్ మరియు మేడికవర్ కర్నూలు వారి సహకారంతో నిర్వహించే ఈ మెడికల్ క్యాంపునుఅమెరికా తెలుగు సంఘం ఆధ్వర్యంలో నిర్వ హించే మెడికల్ క్యాంపు అమెరికన్ తానా ప్రెసిడెంట్ శ ృంగవరపు నిరంజన్ మరి యు ఆళ్లగడ్డ శాసనసభ్యు రాలు భూమా అఖిలప్రియ ప్రారంభిస్తారనిపేర్కొన్నారు .

శిరివెళ్ల మండలం రాజానగరం గ్రామంలో గల జిల్లా పరిషత్ హైస్కూల్ లో నిర్వహించే మెగా మెడికల్ క్యాంపును గ్రామ ప్రజలు, సమీప గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసు కొని వైద్య సేవలు పొందవచ్చు ని పుల్లయ్య చౌదరి పిలుపునిచ్చారు.

# భక్తితో అయ్యప్పస్వామి దీపోత్సవం.



**బేతంచెర్ల డిసెంబర్ 19 పల్లె వెలుగు** బేతంచెర్ల పట్టణం లోని అయ్యప్ప ఆలయం నుండి బేతంచెర్ల పలక చింత మాను ఆంజనేయ స్వామి దేవాలయం మీదుగా కొత్త బస్ స్టాండ్, పాత బస్ స్టాండ్, గాయత్రి మార్కెట్ ప్రక్క రోడ్ నుండి అమ్మవారిశాల,మెయిన్ బజార్ మీదుగా, అయ్యప్ప ఆలయం వరకు అయ్యప్ప దీపోత్సవ కార్యక్రమమును గురువారం నిర్వహించారు.భారీగా అయ్యప్ప స్వామి మాలాధారులు,అయ్యప్ప భక్తులు కలిసి గొప్ప ఊరేగింపు నిర్వహించారు. డీజేల సౌండ్ తో, చిన్నారుల కోలాటలతో బేతంచెర్ల పట్టణం దద్దరిల్లింది. ఆయప్ప భక్తులు, స్వామియే అయ్యప్ప- శరణం శరణం -అయ్యప్ప, స్వామి శరణం - అయ్యప్ప శరణం అంటూ గట్టిగా నినాదాలు ఇచ్చారు.అయ్యప్పస్వామి భక్తి గీతాలు ఆకాశాన్ని మిన్నంటాయి. చిన్నారుల కోలాటం చూపరులను ఆకట్టుకున్నాయి. బేతంచెర్ల అయ్యప్ప స్వామి కమిటి ఆధ్వర్యంలో అయ్యప్ప దీపోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.



# రక్తదానం ప్రాణదానం తో సమానం : మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్



**ఆళ్లగడ్డ ప్రతినిధి డిసెంబర్ 19 పల్లె వెలుగు** రక్తదానం ప్రాణదానం తో సమానమని మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాళ్ళ భాషా పేర్కొన్నారు. గురువారం ఆళ్లగడ్డ పట్టణంలోని డాక్టర్ పుల్లారెడ్డి వీధిలో తల సేమియా తో బాధపడే చిన్నారుల కొరకు గర్భిణీ స్త్రీల కోసం ఆళ్లగడ్డ బ్లడ్ డోనర్స్ టీం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలన్నారు. రోడ్డు ప్రమాదాలకు గురైన వారు, గర్భిణీ స్త్రీలు, తలసేమియా తో బాధపడే వారి కొసం రక్త దాతల నుండి సేకరించిన రక్తం ఎంతో మంది ప్రాణాలను నిలబెడుతుందని వారు తెలిపారు. దాతలతో పాటు ముఖ్యఅతిథిగా పాల్గొన్న సామాజిక కార్యకర్త బీరువాళ్ళ భాష కూడా రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు. అనంతరం ముఖ్య అతిధులను ఆళ్లగడ్డ బ్లడ్ డోనర్స్ టీం సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో హకీం, బ్యాటరీ బాజాన్, అబ్దుల్ ఖాదర్, షేక్ రఫీ, ఆళ్లగడ్డ బ్లడ్ డోనర్స్ టీం అధ్యక్షులు మహమ్మద్ హుస్సేన్, నంద్యాల బ్లడ్ సెంటర్ నిర్వాహకులు ప్రవీణ్, మనోహర్, ఖాదర్, రక్త దాతలు పాల్గొన్నారు.

# రైల్వే విశ్రాంత ఉద్యోగుల దినోత్సవం




**పల్లె వెలుగు డిసెంబర్ 19** డోన్ పట్టణం మద్రి రాఘవయ్య భవనం నందు రైల్వే విశ్రాంత ఉద్యోగుల దినోత్సవ సందరరేగా రైల్వే పెన్షనర్స్ వెలేరే అసోసియేషన్ ఆధ్వర్యంలో 73 సంవత్సరాల రైల్వే విశ్రాంత ఉద్యోగులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రామక ృష?మ ఆచార్యులు పాల్గొన్నారు. అనంతరం రైల్వే విశ్రాంత ఉద్యోగులకు రావలసిన బకాయిలు కేంద్ర ప్రభుత్వం చెల్లించాలని మరియు కొత్త పెన్షన్ పద్ధతిని రద్దుచేసి పాత పెన్షన్ పద్ధతిని కొనసాగించాలని డిమాండ్ చేశారు.

# కర్నూలు జిల్లా సమన్వయ కమిటీ కు ముఖ్య అతిథిగా హాజరైన మంత్రాలయం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి గారు

**ఎమ్మిగనూరు పల్లె వెలుగు** కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ ఆఫీసులో ఈరోజు కర్నూల్ జిల్లా ఎమ్మెల్యేలు, ఇంచార్జు సమక్షంలో జరిగిన సమన్వయ కమిటీలో రాబోవు సమస్యల మీద, ఇతర అభివృద్ధి పనుల మీద అలాగే పార్టీ అభివ ృద్ధి మీద జరిగిన మీటింగ్లో జిల్లా అధ్యక్షులు తిక్కా రెడ్డి గారు పత్తికొండ ఎమ్మెల్యే కె యి శ్యాంబాబు గారు,కోడుమూరు ఎమ్మెల్యే దస్తగిరి గారు మంత్రాలయం ఇంచార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి గారు ఆలూరు ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ గారు మరియు విషు?వర్ధన్ రెడ్డి గారు మరియు ముఖ్య నేతలు తదితరులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ పై పార్లమెంటులో అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను వెంటనే బర్తరాఫ్ చేయాలి




సహకార మంత్రి అమిత్ షా భారతదేశ ప్రజలందరికీ క్షమాపణలు చెప్పాలనీ, అతను తన కేంద్రమంత్రి పదవికి రాజీనామా చేయాలనీ, భారత రాజ్యాంగాన్ని నిర్మించి దశాదిశా నిర్దేశం చేసి భారతదేశంలో సామాజిక, సాంఘిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ, నైతిక

**- ప్రజా సంఘాలు.**

పాములపాడు డిసెంబర్ 19 పల్లె వెలుగు మండల కేంద్రమైన పాములపాడులో మొన్న పార్లమెంటులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హెూం మంత్రి అమిత్ షాను వెంటనే బర్తరఫ్ చేయాలని ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జాతీయ మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు నల్లమల. అబ్రహం, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి. అంకన్న, కెవిపిఎస్ నాయకులు ఎం.రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు- ఎస్. షేక్షావలి, మాల మహానాడు జిల్లా మహిళా నాయకురాలు శిరీష, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి టి. వెంకటేశ్వరరావు లు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతను ఎవరైనా అవమానించాలని చూస్తే ప్రత్యామ్నాయ శక్తిగా అవతరించి కోట్ల ప్రజల గొంతుకై నినదించి, ఓటు అనే ఆయుధంతో మట్టికరిపిస్తామని హెచ్చరించారు.

మనువాదులకు బ్రాహ్మణ భావజాలానికి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఎప్పటికీ కూడా ఈ దేశంలో ప్రత్యామ్నాయ శక్తిగా నిలుస్తాడన్నారు. అందుకనే ప్రత్యామ్నాయ సంస్కృతి, రాజకీయాలకు సమాజ నిర్మాణానికి సమసమాజ స్థాపనకు డాక్టర్ బి.అర్.అంబేద్కర్ పేరు ఎప్పటికీ సమాజంలో ప్రత్యామ్నాయ నినాదంగా జై అంబేద్కర్ జై భీమ్ నినాదం ప్రజల గొంతుకై నిలుస్తుందన్నారు

భారతదేశ కేంద్ర హెూంశాఖ మంత్రి మరియు సహకార మంత్రి అమిత్ షా పార్లమెంట్ లో పార్టీ నుండి, మంత్రి పదవి నుండి తక్షణమే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.

అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అంబేద్కర్ అంటే ఏమొస్తుంది అదే దేవుడిని తలుచుకుంటే ఏడు జన్మల దాకా స్వర్గము లభిస్తుందని అన్నాడన్నారు.

భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని పార్లమెంట్లో అనుచిత వ్యాఖ్యలు చేసి, అవమానించిన కేంద్ర హెూం మంత్రి మరియు

పరమైనటువంటి విషయాలలో భారత ప్రజల మొత్తానికి అణగారిన ప్రజల యొక్క ఆశాజ్యోతిగా, అంటరానితనం, అస్పృశ్యత, వెలివేతలు, సామాజిక బహిష్కరణలు, వివక్షలు ఎదుర్కొంటున్నటువంటి జాతికి ఓటు హక్కును సమానత్వానికి చిహ్నంగా ఇచ్చి ప్రాథమిక హక్కులు, ప్రాథమిక విధులు, ప్రాదేశిక సూత్రాలలో అభివృద్ధి సంక్షేమానికి నిలువెత్తు నిదర్శనంగా సృష్టించి, సమాజాన్ని గొప్పగా తీర్చిదిద్దే విధంగా అభివృద్ధి అభ్యున్నతి సాధించే దిశగా రాజ్యాంగ పీఠికలో స్వేఛ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం, సమన్యాయం పొందుపరచిన గొప్ప మహానుభావుడన్నారు.

భారత రాజ్యాంగం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా నిర్మించబడింది అంటే ఆయన రెండు సంవత్సరాలు కష్టపడి రాసిన రాజ్యాంగమే అన్నారు.

భారతదేశము ఏ మతానికి, ఏ పార్టీకి, ఏ వ్యక్తికి చెందినది కాదనీ, మత స్వేఛ్ఛనిచ్చిన భారతదేశం ఒక లౌకిక దేశం అని, ఇది కుల మతాలకు అతీతంగా, మన అందరిదీ అని ఎలుగెత్తి చాటారు.

దేశ పౌరులకు స్వేఛ్ఛా హక్కులు కల్పించిన భావప్రకటనా, వాక్ స్వాతంత్ర్యపు స్వేఛ్ఛాయుత దేశం మన భారతదేశం అన్నారు.

మన భారతదేశం ఏ అధికార భాషకు చెందినది కాదు, అన్ని భాషల, అన్ని మతాల సమాహారం అన్నారు.భారతదేశ ఏ మత గ్రంధానికి, ఏ ఒక్క మతానికి చెందినది కాదన్నారు.

దేశ ప్రజలు విశ్వాసం, నమ్మకం చూపించాల్సింది రాజ్యాంగం మీద అని అన్నారు.ఆర్థికపరమైన విషయాలలో దేశం మొత్తం కూడా గొప్పగా రాణించాలని భారతీయ రిజర్వు బ్యాంకు మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత ఆర్థిక సమస్యల ప్రతిస్పందనకు 1935 ఏప్రిల్ 1న స్థాపించబడిందన్నారు. రిజర్వు బ్యాంకు జారీ సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ ద్వారా మార్గదర్శకాల ఆధారంగా జరిగిందన్నారు. ఆర్బిఐ చట్టం 1934గా ఈ మార్గదర్శకాలను ఆర్బిఐ పని శైలి, క్లుప్తంగా తన పుస్తకంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సమర్పించారు.

మార్గదర్శకాల మేరకు బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఇది "రూపాయి సమస్య - దీని మూలం, దాని పరిష్కారం" ది ప్రాబ్లం ఆఫ్ రూపీ అనే పేరు పెట్టి హిల్టన్ యంగ్ కమిషన్ కు సమర్పించారన్నారు.

బీజేపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఈ దేశ కరెన్సీలో బాబాసాహెబ్ డాక్టర్ బి.అర్.అంబేద్కర్ ముఖచిత్రాన్ని ఇండియన్ కరెన్సీలో పెట్టాలన్నారు. ఆ దిశగా కాంగ్రెస్ పార్టీ, అలాగే ఇతర మిత్ర పక్షాలు, ప్రతిపక్ష పార్టీలకు అటు దేశంలో, ఇటు రాష్ట్రాల్లో ఉన్న పార్టీలన్నీ కలిసికట్టుగా మీ మీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలనీ కోరారు.

ప్రపంచ పటంలో తన విజ్ఞాన సంపత్తితో మన దేశ ఖ్యాతిని ప్రతిష్టను నిలిపిన మహనీయుడను ఈ దేశ కరెన్సీలో వెనువెంటనే ముద్రించాలన్నారు.

ఇలా దేశంలోని స్థితిగతులను, సమస్యలను, ఆ సమస్యలకు పరిష్కారాలను ఒక దిక్సూచి లాగా తన ప్రపంచ జ్ఞానాన్ని మొత్తం కూడా రంగరించుకుని దేశాన్ని తన దృష్టితో ఆలోచిస్తూ ఒక ప్రత్యామ్నాయ సంస్కృతికి పునాదులు వేసినటువంటి బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఇలా పార్లమెంట్ లో బీజేపీ ప్రతినిధి కేంద్ర హెూం మంత్రి మరియు సహకార మంత్రి అమిత్ షా మాట్లాడడం అనేటటువంటిది దేశవ్యాప్తంగా చర్చినీయాంశమవుతుందన్నారు.

ఒక మతాన్ని అడ్డం పెట్టుకొని, మతవిద్వేషానికి తెరలేపుతూ భారత రాజ్యాంగం ద్వారా పరిపాలించబడాలని మరిచి ఆ నియమాన్ని పక్కనపెట్టి అంబేద్కర్ అంబేద్కర్ అంటే ఏమొస్తుంది దేవుడిని పూజిస్తే ఏడు జన్మల దాకా స్వర్గము లభిస్తుందని అనడం వెనుక మతాన్ని అంబేద్కరిజాన్ని ముడి పెడుతూ మాట్లాడిన విధానం మీ చిత్తశుద్ధిని బాబాసాహెబ్ డాక్టర్ బి.అర్.అంబేద్కర్ పై మీ బీజేపీ పార్టీకి ప్రభుత్వానికి వున్న ద్వంద్వ వైఖరిని బయటపెట్టిందన్నారు.

మీ అనుచిత వ్యాఖ్యలపై తీవ్రంగా ఖండిస్తున్నాం వెంటనే క్షమాపణలు చెప్పాలని నవ భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.అర్.అంబేద్కర్ జీవితాన్ని పాఠ్య పుస్తకాలలో అలాగే రాజ్యాంగాన్ని పాఠ్య పుస్తకాలలో యుద్ధ ప్రాతిపదికన చేర్చాలని అప్పుడే అందరికీ రాజ్యాంగ నీతి విలువలు ప్రతి ఒక్కరికీ చేరువవుతుందని భారతదేశ ప్రజలకు మహనీయుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జీవితం ఆదర్శంగా స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు .సాయి కృష్ణ?, జూపాడు బంగ్లా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి- గణేష్, ప్రజా సంఘాల నాయకులు ఇస్కాల టిడిపి నాయకుడు ఎం.జాన్ బాబు, సిపిఎం పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు, దరగయ్య, వాల్మీకి సంఘం నాయకులు శ్రీనివాసులు, ఏమ్మని ఏసన్న, తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

## కష్టపడకుండా వచ్చేది ఏదీ నిలబడదు: నారా భువనేశ్వరి



కుప్పం చీఫ్ బ్యూరో డిసెంబర్ 19 పల్లె వెలుగు యువత చేతిలోనే దేశ భవిష్యత్ ఉందని.. కష్టపడితే విజయం సొంతమవుతుందని ఏపీ సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు..

రెండోరోజు కుప్పం పర్యటనలో భాగంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులతో ఆమె ముఖాముఖి నిర్వహించారు. అంతకుముందు కళాశాల ఆవరణలో ఆమె మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ ఐటీ రంగంలోనూ మహిళలు రాణించడం సంతోషకరమన్నారు. విజన్తో ముందుకెళితే అదృశాలు సృష్టించవచ్చని చెప్పారు. నిత్యం ప్రజల గురించి ఆలోచించే సీఎం చంద్రబాబే తనకు స్ఫూర్తి అన్నారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్ బాగుండాలని ఎంతో కష్టపడి చదివిస్తారని.. వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందన్నారు. ఒకప్పుడు మహిళలు ఇంటికే పరిమితమయ్యేవాళ్లని.. ఆ తర్వాత పరిస్థితులు మారాయని చెప్పారు. ఇప్పుడు అన్ని రంగాల్లోనూ మహిళలు ముందున్నారన్నారు.

## తల్లిపాల బ్యాంకు ను ప్రారంభించనున్న: కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం చీఫ్ బ్యూరో డిసెంబర్ 19 పల్లె వెలుగు భీమవరం ప్రభుత్వ ఆసుపత్రిలో తల్లిపాల బ్యాంకును డిసెంబర్ 20న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి. ప్రారంభిస్తారని

సుశేణా హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నాగార్జున కన్స్ట్రక్షన్ కంపెనీ, ఇతర ముఖ్య భాగస్వాముల సహకారంతో తల్లిపాల బ్యాంకును భీమవరం ప్రభుత్వ ఆసుపత్రి నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంబంధించి ఆహ్వాన పత్రికను జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ని కలిసి సుశేణా హెల్త్ ఫౌండేషన్ ప్రతినిధి స్టేట్ మిల్క్ బ్యాంక్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్ లక్కర్సు, డిసిహెచ్ఎస్ డాక్టర్ సూర్యనారాయణ అందజేశారు.

తల్లులకు సమగ్ర లాక్టేషన్ మద్దతు అందించడానికి, శిశువులకు అత్యుత్తమ పోషణను నిర్ధారించడానికై ఏర్పాటు చేయబడిందన్నారు. తల్లిపాలపై సలహా, పాల దానం, లాక్టేషన్ ప్రయోజనాలపై అవగాహన కల్పించడానికి ప్రయోజనంగా ఉంటుందని సుశేణా హెల్త్ ఫౌండేషన్ ప్రతినిధి స్టేట్ మిల్క్ బ్యాంక్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రమేష్ లక్కర్సు తెలిపారు.

## అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎండి ఫయాజ్



నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 19 . పల్లె వెలుగు నంద్యాల స్థానిక అయ్యప్ప స్వామి ఆలయం నందు అయ్యప్ప దీక్ష చేపట్టిన కౌన్సిలర్ ఖండే శ్యాంసుందర్ లాల్ ఏర్పాటు చేసిన పడిపూజకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్ హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించి పురోహితులచే ఆశీర్వాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గోవింద నాయుడు, బింగుమళ్ల శ్యా%శీ% సుందర్ గుప్త, బుగ్గ రాముడు తదితరులు పాల్గొన్నారు.



## స్టేట్ లెవెల్ కంపెనషన్స్ ట్రోఫీ నీ ప్రారంభించిన మంత్రులు ఎన్ఎండి ఫరూక్ , రాంప్రసాద్ రెడ్డి





నంద్యాల ప్రతినిధి. డిసెంబర్ 19 పల్లె వెలుగు :మంగళగిరి నందు జరిగిన రాష్ట్రస్థాయి కంపెనషన్స్ ట్రోఫీ నీ ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ మరియు న్యాయ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ , రాష్ట్ర స్పోర్ట్స్ మినిస్టర్ రాంప్రసాద్ రెడ్డి పాల్గొని ప్రారంభించడం జరిగింది . ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులకు యువకులకు క్రీడలు చాలా ముఖ్యమైనవని మనిషి హెల్తీగా ఉండాలంటే క్రీడలు చాలా అవసరమని క్రీడలు ఆడడం వల్ల మనిషి ఉల్లాసంగా ఉండటమే కాకుండా వాటి వల్ల సంపాదించిన సర్టిఫికెట్స్ ద్వారా గవర్నమెంట్ ఆఫీసులలో ఉద్యోగాలు సంపాదించవచ్చని ఆరోగ్యపరంగా కూడా స్పోర్ట్స్ చాలా ముఖ్యమైనవని తెలిపారు

## ఎవరైనా కొన్న వస్తువు గురించి నష్టపోతే వాట్సప్‌లోనూ వినియోగదారుల కమిషన్‌కు ఫిర్యాదు చేయవచ్చు:- రమేష్



పాములపాడు డిసెంబర్ 19 పల్లె వెలుగు -పాములపాడు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో టెలికం అడ్వైజరి కమిటీ మెంబర్ నందికొట్కూరు నియోజవర్గం టిడిపి యువ నాయకులు కురువ. రమేష్ మాట్లాడుతూ ఎవరికైనా కొన్న వస్తువుల మీద నష్టం వాటిల్లితే వాట్సాప్ లోను వినియోగదారులు కమిషన్ కు ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ రంగ సంస్థ (భారత్ సంచార్ నిగం లిమిటెడ్) టెలికం అడ్వైజరి సలహా కమిటీ సభ్యులు %డ% టిడిపి యువ నాయకుడు కురువ.రమేష్ మాట్లాడుతూ ఎమ్మార్పీ(ఎమ్మార్పీ) రేట్ల కంటే, ఏ వ్యాపారి అయినా ఎక్కువ ధరకు వస్తువులు విక్రయిస్తున్నారా? నాసిరకం ఉత్పత్తులు అంటగట్టి సేవాలోపానికి పాల్పడ్డారా? అయితే ఇక నుంచి మీ ఇంటి నుంచే వినియోగదారుల కమిషన్‌కు ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. కేంద్ర వినియోగదారుల మంత్రిత్వ శాఖ ఇందు కోసం 'వాట్సప్ చాట్‌బాట్' సేవలను తీసుకొచ్చిందన్నారు.

వాట్సప్ నంబర్ 88000 01915 లో మొదట హాయ్ అని టైప్ చేయాలన్నారు. అక్కడి సూచనల ఆధారంగా వివరాలు నమోదు చేస్తే జాతీయ వినియోగదారుల కమిషన్ హెల్ప్‌లైన్‌లో ఫిర్యాదు నమోదవుతుంది. అనంతరం కేసు పరిష్కారం కోసం ఈ వివరాలు ఆయా జిల్లా వినియోగదారుల కమిషన్‌కు పంపుతారన్నారు. కేసు పరిష్కారం అయ్యే వరకు అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తారు. దీంతో పాటు 1800114000 లేదా 1915 నంబర్‌కు కాల్ చేసి సైతం (ఉదయం 8గంటల నుంచి రాత్రి 8గంటల వరకు) ఫిర్యాదు చేయొచ్చునన్నారు.

ప్రతి రోజూ వేల ఫిర్యాదులు నమోదవుతుండగా, అందులో పరిష్కారమైన కేసులకు సంబంధించిన వివరాలను కేంద్ర వినియోగదారుల మంత్రిత్వశాఖ వెబ్‌సైట్‌లో ఎన్‌సీహెచ్ సక్సెస్ స్టోరీస్' పేరుతో పొందుపరుస్తోందన్నారు.

# తిరుమల తిరుపతి దేవస్థానం జనవరి 10, 2025 నుండి జనవరి 19, వరకు వైకుంఠ ఏకాదశి ఉత్సవాలు

## టీటీడీ ఈవో జై శ్యామలరావు

**తిరుమల, చీఫ్ బ్యూరో డిసెంబర్ 19, పల్లె వెలుగు** తిరుమల తిరుపతి దేవస్థానం జనవరి 10, 2025 నుండి జనవరి 19, 2025 వరకు తిరుమలలో జరిగే పవిత్రమైన వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు సన్నాహాలు ప్రారంభించింది. 10 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాలపై టీటీడీ ఈవో జె.శ్యామలారావు, అదనపు ఈవో సిహెచ్.వెంకయ్య చౌదరి అధికారులతో కలిసి అన్నమయ్య భవన్‌లో ఏర్పాట్లు నిర్వహించి, సమీక్ష చేశారు. వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి ఈ నెల 23న ఉదయం 11 గంటలకు 10 రోజుల శ్రీవాణి టికెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారని ఈవో తెలిపారు. ఈ నెల 24న ఉదయం 11 గంటలకు 10 రోజుల ఎస్‌ఈడీ టోకెన్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారన్నారు.శ్రీవాణి ట్రస్ట్–లింక్డ్ వీఐపీ బ్రేక్ దర్శనం టిక్కెట్ల కోటాను డిసెంబరు 23న ఆలయ నిర్వాహకులు విడుదల చేస్తారని శ్యామలరావు చెప్పారు. ఉత్సవ కాలానికి సంబంధించిన రూ. 300 ప్రత్యేక ప్రవేశ దర్శన టిక్కెట్ల కోటాను కూడా టీటీడీ విడుదల చేస్తుంది. టీటీడీ ఉత్సవాల్లో భాగంగా 10 రోజుల పాటు తిరుపతిలో ఎనిమిది టికెట్ కౌంటర్లు, తిరుమలలో ఒక కౌంటర్‌ను ఏర్పాటు చేస్తుంది.టోకెన్లు లేదా టికెట్లు ఉన్న భక్తులు మాత్రమే శ్రీవారి దర్శనానికి అనుమతి ఉంటుంది. టోకెన్ లేని భక్తులు తిరుమలకు రావచ్చు గానీ వారికి దర్శనం లభించదు. టోకెన్లు లేదా టికెట్లు లేని భక్తులను క్యూ లైన్లలోకి అనుమతించరు. వైకుంఠ ఏకాదశి నాడు తెల్లవారుజామున 4:45 నిమిషాలకు ప్రొటోకాల్ దర్శనాలు ప్రారంభమౌతాయి. ఈ క్రమంలో వైకుంఠ ఏకాదశి రోజున వేదాశీర్వచనాలు కూడా రద్దవుతాయి. ఆ రోజున ఉదయం 9 నుండి 11 గంటలు వరకు స్వామివారు స్వర? రథంపై ఊరేగుతారు. వైకుంఠ ద్వాదశి రోజున తెల్లవారు జామున 5:30 నుండి 6:30 వరకు శ్రీవారి పుష్కరిణిలో టీటీడీ అధికారులు చక్రస్నానం కార్యక్రమాన్ని నిర్వహిస్తారు.వైకుంఠ ఏకాదశి రోజు (జనవరి 10) దర్శనానికి ప్రోటోకాల్ వీఐపీలను మాత్రమే అనుమతిస్తామని టీటీడీ ప్రకటించింది. ఉత్సవాల కోసం భారీ యాత్రికుల రద్దీని ద ృష్టిలో ఉంచుకుని, 10 రోజుల పండుగ కాలంలో తిరుమలలో వేదాశీర్వచనం, అన్ని రకాల విశేష దర్శనాలను ఆలయ సంస్థ రద్దు చేసింది. కాగా, సంప్రదాయం ప్రకారం, జనవరి 10న తిరుమలలో జరిగే స్వర? రథోత్సవం, మరుసటి రోజు వైకుంఠ ద్వాదశి సందర్భంగా చక్రస్నానం కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రోజుకు 3.5 లక్షల లడ్డూలను తయారు చేసి భక్తులకు పంపిణీ చేయడంతో పాటు 3.5 లక్షల లడ్డూలను టీటీడీ బఫర్ స్టాక్‌లో ఉంచనుంది.

**–టీటీడీ నిర?యాలివే..**

వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి ఈ నెల 23న ఉదయం 11 గంటలకు 10 రోజుల శ్రీవాణి టికెట్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.

ఈ నెల 24న ఉదయం 11 గంటలకు 10 రోజుల ఎస్‌ఈడీ టోకెన్లు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు.

జనవరి 10 నుంచి 19 వరకూ 10 రోజులకు వైకుంఠ ద్వార దర్శనాలకు సంబంధించి తిరుపతిలో 8 కేంద్రాలు, తిరుమలలోని ఒక కేంద్రంలో సర్వదర్శనం టోకెన్లు కేటాయిస్తారు.

తిరుపతిలోని ఎం.ఆర్.పల్లి, జీవకోన, రామానాయుడు స్కూల్, రామచంద్ర పుష్కరిణి, ఇందిరా మైదానం, శ్రీనివాసం, విష? నివాసం, భూదేవి కాంప్లెక్స్, తిరుమలలోని కౌస్తుభం విశ్రాంతి భవనంలో టోకెన్లు కేటాయిస్తారు.

టోకెన్ జారీ కేంద్రాల వద్ద భక్తులకు అవసరమైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సీఈకి ఆదేశం. టోకెన్లు, టికెట్లు ఉన్న భక్తులకు మాత్రమే దర్శనాలకు అనుమతి ఇస్తారు. టోకెన్లు లేని భక్తులను దర్శన క్యూలైన్లలోకి అనుమతించరు.

వైకుంఠ ఏకాదశి రోజున ఉదయం 04:45 గంటలకు ప్రోటోకాల్ దర్శనాలు ప్రారంభం కాగా.. అధిక రద్దీ కారణంగా ఆ రోజున ఆలయంలో వేదాశీర్వచనం రద్దు చేశారు.

ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకూ స్వర?రథం, ఉదయం 5:30 నుంచి 6:30 వరకూ శ్రీవారి పుష్కరిణిలో చక్రస్నానం జరుగుతాయి. గోవిందమాల భక్తులకు ఎలాంటి ప్రత్యేక దర్శన సదుపాయం ఉండదు.

# రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తా - ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్

## జాతీయ రైతు దినోత్సవం సదస్సులో బీ ఎంపీ పుట్టా మహేష్ కుమార్.




**దిల్లీ /ఏలూరు చీఫ్ బ్యూరో, డిసెంబరు 19:పల్లె వెలుగు** రైతు కుటుంబం నుంచి వచ్చిన తాను అన్నదాతల సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం పనిచేస్తున్నట్లు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ఫార్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దిల్లీలో గురువారం జరిగిన సదస్సుకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రైస్ బౌల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ గా పిలిచే ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో 90 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని ఎంపీ తెలిపారు. ఏలూరు జిల్లాలో మెట్ట, మాగాణి, వాణిజ్య వంటి అన్ని రకాల పంటలు సాగు చేస్తున్నారని, రైతుల సమస్యల పరిష్కారం కోసం తాను క ృషి చేస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. తాను ఎంపీగా విజయం సాధించిన అనంతరం పామాయిల్, పొగాకు, ఆక్వా రైతుల సమస్యలు పరిష్కరించినట్లు ఎంపీ వెల్లడించారు. ఎన్నికల సమయంలో పామాయిల్ టన్ను రూ.12 వేలు ధర పలకగా రూ.17 వేలు గిట్టుబాటు ధర కల్పిస్తామని ఇచ్చిన హామీ మేరకు కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడటంతో ప్రస్తుతం రైతులకు రూ.20 వేలు పైచిలుకు గిట్టుబాటు ధర లభిస్తుందని ఎంపీ తెలిపారు. పంట ఉత్పత్తిపై పరిమితి ఉండటం వల్ల తాము ఆర్థికంగా నష్టపోతున్నామని పొగాకు సాగు చేస్తున్న రైతులు ఎంపీగా గెలిచిన మరునాడే తన ఎదుట గోడు వెళ్ళబోసుకున్నారని, సమస్యను కేంద్ర ప్రభుత్వం ద ృష్టికి తీసుకెళ్లి పంట ఉత్పత్తి పరిమితిని ఎత్తి వేయించడం వల్ల పొగాకు రైతులకు రూ.110 కోట్ల మేర లబ్ధి చేకూరిందని ఎంపీ స్పష్టం చేశారు. పొగాకు ఉత్పత్తుల వినియోగం తగ్గించాలని ప్రస్తుతం 28 శాతం ఉన్న జీఎస్టీని 34 శాతం పెంచాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచన చేస్తుందని, తద్వారా రైతులు నష్టపోయే అవకాశం ఉన్నందున జీఎస్టీ పెంచవద్దని ఇప్పటికే తాను కేంద్ర పెద్దలకు విజ్ఞప్తి చేసినట్లు ఎంపీ తెలిపారు. త్వరలోనే దీనిపై పొగాకు బోర్డు చైర్మన్, కార్యదర్శిని కలిసి వినతిపత్రం అందజేస్తున్నట్లు ఎంపీ పేర్కొన్నారు. ఆక్వా రైతులకు నాణ్యమైన ఫీడ్ అందించడంతో పాటు రాయితీపై విద్యుత్తు కనెక్షన్ ఇవ్వాలని ఇటీవల వ్యవసాయ శాఖ మంత్రికి విజ్ఞప్తి చేసినట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ చెప్పారు. రైతులకు మరింతగా గిట్టుబాటు ధర కల్పించడానికి ఏలూరు జిల్లా పరిధిలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమల ఏర్పాటు, శీతల గిడ్డంగుల నిర్మాణానికి తన వంతు క ృషి చేస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పేర్కొన్నారు

# ఆర్టీసీ బస్సు ప్రయాణం సురక్షితం ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి



ఆర్టీసీ బస్సులలో ప్రయాణం చేయడం ప్రజలకు సురక్షితమని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు.

గురువారం ఏపీఎస్ఆర్టీసీ ఆదోని బస్టాండ్ నందు రెండు నూతన బస్సులను ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారధి గారు పచ్చా జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్థసారధి మాట్లాడుతూ ప్రజల అవసరాలరీత్యా నేను ఎమ్మెల్యే అయిన తర్వాత 19 కొత్త బస్సులను తీసుకొచ్చామని తెలిపారు.

ప్రజలకు ఆదోని నుండి దూరప్రాంతాలకు వెళ్లడానికి డీలక్స్, ఎక్స్ప్రెస్ వంటివి బస్సులను కూడా ఏర్పాటు చేశామన్నారు.

నేడు చూసుకుంటే ప్రైవేటు బస్సులను తలదన్నేలా ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశామన్నారు.

ప్రజలందరూ కూడా నూతన బస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఆన్లైన్ లోనే సెలవు - సకాలంలో హాజరు : ఎంపిడిఒ శివ మల్లేశ్వరప్ప.



**శిరివెళ్ల డిసెంబర్ 19** : మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఉన్నటువంటి గ్రామ సచివాలయ ఉద్యోగులు సెలవు పెట్టాల్సి వస్తే ఆన్లైన్ ద్వారా సెలవు పెట్టినట్లు కారణం తెలుపుతూ నమోదు చేసుకోవాలని ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప పేర్కొన్నారు. మండల పరిధిలోని పలు గ్రామ సచివాలయాలను గురువారం ఆయన పర్యవేక్షణ జరిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాలలో ఉన్నటువంటి గ్రామ సచివాలయ సిబ్బంది ఉద్యోగులు సకాలంలో హాజరు అయ్యి తంబు వేయాలని సూచించారు. ప్రస్తుతం ఆన్లైన్ లో హాజరు, గైర్హాజరు వివరాలు తెలుస్తున్నందున ఎవరు ఏ సమయానికి హాజరవుతున్నారు, విధులు ముగించుకొని తిరిగి ఎప్పుడు వెళుతున్నారు, అన్నది ప్రభుత్వానికి స్పష్టంగా తెలిసిపోతున్నదని ఎంపీడీవో

స్పష్టం చేశారు.మానువల్ గా సెలవు పెడితే ప్రభుత్వానికి తగిన సంజాయిషీ ఇచ్చుకోవాల్సి వస్తుందన్నారు.

# ట్రాక్టర్ ఆటో డీ

## -ముగ్గురికి గాయాలు





**కొత్తపల్లి: డిసెంబర్ 19 పల్లె వెలుగు** ఎదురెదురుగా వస్తూ ఓ ట్రాక్టర్ ఆటో రెండు డీకొన్న ఘటన గురువారం రాత్రి మండల పరిధిలోని దుద్యాల, కొత్తమాడుగుల రహదారి మధ్యలో చోటుచేసుకుంది. ఈ సంఘటనలో ముగ్గురికి గాయాలు అయ్యాయి. వివరాల్లోకి వెలితే మండలంలోని కొక్కెరంచ గ్రామానికి చెందిన నాగలక్ష్మమ్మ, రంగస్వామిలు కొడుకు పెళ్లి సరకులు తీసుకొచ్చేందుకు ఆటోలో ఆత్మకూరు పట్టణానికి వెళ్లి తిరిగి వస్తున్నారు. అదే సమయంలో ఆత్మకూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన ఓ ట్రాక్టర్ కొత్తపల్లి మండలంలోని ఎదురుపాడు గ్రామం నుంచి కట్టెలు. వేసుకొని తిరిగి వెంకటాపురం వెలుతుంది. ఈ క్రమంలో దుద్యాల, కొత్తమాడుగుల మధ్యలోని సుద్దవాగు వద్ద ఎదురెదురుగా వస్తున్నాయి. ఆటో ట్రాక్టర్ను క్రాస్ చేసే సమయంలో వెనుకభాగాన బలంగా డీకొన్నాయి. దీంతో ఆటోలో ఉన్న నాగలక్ష్మమ్మ. రంగస్వామితో పాటు గ్రామానికి చెందిన నారాయణమ్మ అనే వారికి రక్తగాయాలు అయ్యాయి. అటుగా వెలుతున్న ప్రయాణికులు చూచి క్షతగాత్రులను మరో ఆటోలో వైద్యం కోసం ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ ఎం.కేశవ సంఘటన స్థలాన్ని పరిశీలించి ఘటనకు గల కారణాలను సేకరిస్తున్నామన్నారు.

# శుక్రవారం 36 గ్రామాలలో జరుగనున్న రెవెన్యూ సదస్సులు

## డిఆర్వో విశ్వేశ్వర నాయుడు

**కడప, చీఫ్ బ్యూరో డిసెంబర్ 19: పల్లె వెలుగు** భూ సమస్యల పరిష్కారానికి ఈ శుక్రవారం 36 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు డిఆర్వో విశ్వేశ్వర నాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.బద్వేల్ రెవెన్యూ డివిజన్ లోని బి కోడూరు మండలం అంకన గొడుగునూరు, బి.మఠం మండలం డి. నరసింహాపురం, బద్వేల్ మండలం పుట్టాయపల్లి, గోపవరం మండలం కలువపల్లి, కలసపాడు మండలం కొండపేట, మైదుకూరు మండలం అన్నలూరు, పోరుమామిల్ల మండలం కవలకుంట్ల, ఎస్ ఏ కె ఎన్ మండలం పగడాలపల్లి, పులివెందుల రెవిన్యూ డివిజన్ లోని చక్రాయపేట మండలం కుప్పం, లింగాల మండలం అంబకపల్లె, పులివెందుల మండలం యర్రగుడిపల్లి (1120013), సింహాద్రిపురం మండలం సుంకేసుల, తొండూరు మండలం సంతకొవ్వూరు, వేంపల్లె మండలం వేంపల్లె-3%ఁ%7, వేముల మండలం మీదిపెంట్ల (1121012), వివన్ పల్లి మండలం అయ్యవారిపల్లి, వివన్ పల్లి మండలం కీర్తిపల్లి, జమ్మలమడుగు రెవెన్యూ డివిజన్ లోని చాపాడు మండలం చియ్యపాడు (1114003), దువ్వూరు మండలం నేలటూరు, జమ్మలమడుగు మండలం దానవులపాడు (1116015), కొండాపురం మండలం కొండాపురం, ముద్దనూరు మండలం మంగపట్నం, మైలవరం మండలం తొర్రివేముల (1102021), పెద్దముడియం మండలం యన్. కొత్తపల్లి, ప్రొద్దుటూరు మండలం నంగనూరుపల్లి, రాజుపాలెం మండలం వెలవలి , ఎర్రగుంట్ల మండలం ఇల్లూరు, కడప రెవెన్యూ డివిజన్ లోని పెండ్లి మర్రి మండలం మాచనూరు, సి కె దిన్నె మండలం కొలుములపల్లె, కడప మండలం ఉక్కాయపల్లె, కమలాపురం మండలం టి.సదిపిరాళ్ల, కమలాపురం మండలం రామచంద్రపురం, ఖాజీపేట మండలం రావులపల్లి, సిద్ధవటం మండలం కనుమెలపల్లి, సిద్ధవటం మండలం మండపల్లి, వల్లూరు మండలం తపెట్ల గ్రామాల్లో .. మొత్తము 36 గ్రామాలలో శుక్రవారం రెవెన్యూ సదస్సులు జరుగనున్నాయని డిఆర్వో ఆ ప్రకటనలో తెలిపారు.

# మోహన్ బాబు పిటిషన్ పై తీర్పు సోమవారానికి వాయిదా

**ఇటీవల టీవీ జర్నలిస్టుపై మోహన్ బాబు దాడి**
**గాయపడి ఆసుపత్రిపాలైన జర్నలిస్టు**
**మోహన్ బాబుపై హత్యాయత్నం కేసు నమోదు**
**ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన మోహన్ బాబు**
**హైకోర్టులో ముగిసిన విచారణ**




ఇటీవల ప్రముఖ సినీ నటుడు మోహన్ బాబు ఓ టీవీ జర్నలిస్టుపై మైక్ తో దాడి చేయడం తెలిసిందే. ఆ జర్నలిస్టు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిపాలయ్యాడు. కాగా, ఈ ఘటనలో మోహన్ బాబుపై పహాడీ షరీఫ్ పీఎస్ లో హత్యాయత్నం కేసు నమోదు కాగా, ఆయన తెలంగాణ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై నేడు హైకోర్టులో విచారణ పూర్తయింది. తీర్పును సోమవారానికి (ఈ నెల 23) వాయిదా వేశారు.

ఇటీవల కొన్ని రోజుల పాటు మోహన్ బాబుకు, ఆయన చిన్న కుమారుడు మంచు మనోజ్ కు మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. జల్ పల్లిలోని మోహన్ బాబు నివాసం వద్ద ఇరు వర్గాలు బౌన్సర్లను రంగంలోకి దింపడంతో ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి.

కవరేజికి వెళ్లిన టీవీ9 చానల్ జర్నలిస్టు రంజిత్ కుమార్ ను మోహన్ బాబు మైక్ తో కొట్టగా... అతడి తలభాగంలో చెవికి, కంటికి మధ్య ద్యామేజి జరిగినట్టు వైద్యపరీక్షల్లో వెల్లడైంది. మోహన్ బాబు... ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆ జర్నలిస్టు వద్దకు వెళ్లి ఇప్పటికే క్షమాపణ కూడా చెప్పారు.

Editer :M Mahesh Babu, Sai Aishwaryam Apartment,Near Bharatha Matha Temple B block,Flat no 105, Tekke,Nandyal- (Dist)AP Pin.code:518501 Cell No: 9849499960 9059696959